



# మనం

MANAM

చిత్తూరు। తిరుపతి

బుధవారం 10 జూన్ 2026

4 పేజీలు





## ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్ రద్దు చేయాలి



- అన్నమయ్య జిల్లా ఫ్యాప్టో చైర్మన్ హేమలత .

రామసముద్రం జూన్ 9 మనం న్యూస్ : అన్నమయ్య జిల్లా ఇన్ సర్వీస్ లో సుమారు గా 30 సంవత్సరాలు పూర్తయిన వారు కూడా అనగా ఐదు సంవత్సరాలు లోపు సర్వీస్ ఉన్నవారు తప్ప మిగతా ఉపాధ్యాయులు అందరూ కూడా టెట్టు రాయాలని నిబంధన విధించడం పట్ల ఉపాధ్యాయులు ఆవేదనకు గురవుతున్నారని తెలియజేశారు ఉపాధ్యాయులు అబద్రతకు గురవుతున్నారు కావున పరీక్షను పూర్తిగా రద్దు చేయాలి. పరీక్ష రద్దుకు విద్యాశాఖ మంత్రి లోకేష్ కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి పార్లమెంటులో చట్ట సవరణ చేయాలని ఈ సందర్భంగా మాట్లాడిన ఉపాధ్యాయ సంఘం నాయకులు డిమాండ్ చేశారు అనేక డిపార్ట్మెంట్స్ ఉన్నాయి అనేకమంది అర్హత పరీక్షలు ద్వారా ఉద్యోగాలు సంపాదిస్తున్నారు. ఏ డిపార్ట్మెంట్కు లేకుండా కేవలం ఉపాధ్యాయులకు మాత్రమే ఉపాధ్యాయులు పోస్టు పొందిన తర్వాత ఇప్పుడు మళ్లీ కొత్తగా టేట్టు రాయలని నిబంధన తీసుకోని రావడం వల్ల ఉపాధ్యాయులు కొంతమంది వయోభారం వల్ల కొంతమంది ఆరోగ్యం బాగా లేకపోవడం కొంతమంది పాఠశాలలో పని ఒత్తిడి తదితర కారణాలవల్ల టెట్ రాయడం లో ఇబ్బంది అవుతుంది కావున వారందరికీ మినహాయింపు ఇవ్వాలని తెలియజేశారు ఈ సందర్భంగా ఫ్యాప్టో నాయకులు మధుసూదన్, కడియాలు మురళి, నాగమోహన్ రెడ్డి సీపీ ఎస్ శ్రీనివాసులు తదితర నాయకులు పెద్ద ఎత్తున ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



రెండు సంవత్సరాల

# సుపరిపాలన - ప్రజలతో మమేకం

## 12 న తిరుపతిలో ఎన్ డి ఏ కూటమి విజయోత్సవాల సభ నిర్వహణ

- బహిరంగ సభకు హాజరయ్యే వారికి తగిన విధంగా ఏర్పాట్లు:జిల్లా ఇంచార్జ్ మంత్రి, రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్

తిరుపతి, జూన్ 09, మనం న్యూస్: కూటమి ప్రభుత్వం ఏర్పాటై రెండు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా జూన్ 12న తిరుపతి నందు బహిరంగ సభ ఏర్పాటు చేసి ప్రజలతో మమేకమై గత 24 నెలల్లో రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు అందించిన సుపరిపాలన, చేపట్టిన సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను వివరించాలని ఎన్డిఏ ప్రభుత్వం యోచన చేయడం జరిగిందని జిల్లా ఇంచార్జ్ మంత్రి, రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ పేర్కొన్నారు. ఎన్డిఏ కూటమి ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా తిరుపతిలో దామినేడు వద్ద ఏర్పాటు చేసిన బహిరంగ సభలో పాల్గొనేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి, కేంద్ర, రాష్ట్ర మంత్రులు జూన్ 12 న విచ్చేస్తున్న నేపథ్యంలో మంగళవారం సభా ప్రాంగణం వద్ద ముందస్తు ఏర్పాట్లను జిల్లా ఇంచార్జ్ మంత్రి, జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్, జిల్లా ఎస్పి ఎల్. సుబ్బారాయుడుతో కలిసి క్షేత్ర స్థాయిలో సమీక్షించారు. ఈ కార్యక్రమంలో జేసి ఆర్.గోవిందరావు, తిరుపతి ఆర్డిఓ రామ్మోహన్, చంద్రగిరి,సూళ్లూరుపేట, గూడూరు ఎంఎల్ఏ లు పులివర్తి నాని, నెలవల విజయశ్రీ, పాశం సునీల్, క్లీన్ అండ్ గ్రీన్ బ్యూటిఫికేషన్స్ చైర్మన్ సుగుణమ్మ, యాదవ్ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్, ఎన్డిఏ కూటమి ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా జిల్లా ఇంచార్జ్ మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఎన్డిఏ కూటమి ప్రభుత్వం చేపట్టిన సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలన కార్యక్రమాలను వివరించేందుకు తిరుపతి, అమరావతి, విశాఖపట్నం ప్రాంతాల్లో విడివిడిగా సమావేశాలు నిర్వహించాలని గతంలో నిశ్చయించుకోవడం జరిగిందని తెలిపారు. అయితే, దురదృష్టవశాత్తు విశాఖ స్టీల్ ప్లాంట్‌లో జరిగిన అగ్ని ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన కారణంగా బాధితులకు అండగా ఉండాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశించడంతో రాష్ట్ర మానవ వనరులు, ఐటి శాఖ మంత్రితో పాటు పలువురు మంత్రులు బాధితులను పరామర్శించడం జరిగిందన్నారు. దుర్ఘటన పై స్పందించిన ముఖ్యమంత్రి బాధిత కుటుంబాలకు రూ.10 కోట్ల ఆర్థిక సహాయం ప్రకటించారన్నారు. కేంద్రం నుంచి కూడా సహాయం అందించడం జరుగుతుందని, క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించడంతో పాటు బాధిత కుటుంబాలకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు.

ఎన్డిఏ కూటమి ప్రభుత్వం ఏర్పడిన సందర్భంగా కేబినెట్ మంత్రులు ప్రమాణ స్వీకారం చేసిన జూన్ 12 తేదీన మూడు ప్రాంతాలలో కాకుండా రాష్ట్ర స్థాయిలో తిరుపతి పట్టణంలో బహిరంగ సభ ఏర్పాటు చేయాలని నిశ్చయించడం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వ విధ్వంసం నుండి వికాసం వైపు ప్రయాణిస్తోందన్నారు. ఎన్డిఏ ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా ఇచ్చిన మాటకు కట్టుబడి ప్రజల 3లో పేజీలో

## మామిడి కొనుగోళ్లపై జైన్ పరిశ్రమను ఆకస్మిక తనిఖీ చేసిన



- జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్

చిత్తూరు, జూన్ 9 మనం న్యూస్: మామిడి కొనుగోళ్లపై ఆకస్మిక తనిఖీ నిర్వహించిన జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ మంగళవారం గంగాధర్ నెల్లూరు మండలం కేంద్రంలోని జైన్ మామిడి గుజ్జు పరిశ్రమ యాజమాన్యంతో ఆకస్మికంగా తనిఖీ నిర్వహించి అక్కడి రైతులతో మాట్లాడి ఎంత ధర ఇస్తున్నారో అడిగి తెలుసుకున్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పారదర్శకంగా కొనుగోలు నిర్వహించాలని సంబంధిత యాజమాన్యానికి అధికారులకు జిల్లా కలెక్టర్ సూచించారు. మామిడికాయల కొనుగోలు ప్రక్రియపై జైన్ మామిడి గుజ్జు పరిశ్రమ యాజమాన్యాన్ని వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం రైతులతో నేరుగా మాట్లాడి క్షేత్రస్థాయిలో అమలవుతున్న మామిడికాయల ధరలు టోకెన్లు జారీ విధానం, కొనుగోళ్ల ప్రక్రియ పై రైతులని అడిగి తెలుసుకున్నారు. అనంతరం జైన్ యాజమాన్యం వారితో మామిడి ధరలపై సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గంగాధర నెల్లూరు ఎమ్మార్వో, జైన్ యాజమాన్యం, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రధానమంత్రి మోదీ నాయకత్వంలో భారత్ చీకటి నుంచి విద్యుత్ మిగులు దేశంగా మారింది

- కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషి



తిరుపతి, జూన్ 09, మనం న్యూస్:ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం 12 సంవత్సరాల పాలనలో దేశం విద్యుత్ కొరత నుంచి విద్యుత్ మిగులు దేశంగా ఎదిగిందని కేంద్ర వినియోగదారుల వ్యవహారాలు, ఆహార మరియు ప్రజా పంపిణీ, నూతన మరియు పునరుత్పాదక ఇంధన శాఖల మంత్రి ప్రహ్లాద్ జోషి అన్నారు. తిరుపతి నగరంలోని గ్రాండ్ రిడ్జ్ హోటల్‌లో మంగళవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, “విశ్వాసానికి, అభివృద్ధికి, జనకల్యాణానికి 12 సంవత్సరాలు” కార్యక్రమంలో భాగంగా కేంద్ర ప్రభుత్వ విజయాలను వివరించారు.2014కు ముందు దేశంలో గరిష్ట విద్యుత్ డిమాండ్ 123 గిగావాట్లు ఉన్న సమయంలో ఉత్తర భారతదేశంలోని అనేక ప్రాంతాలు విద్యుత్ కోతలతో ఇబ్బందులు పడ్డాయని, అయితే మోదీ ప్రభుత్వ హయాంలో ఈ ఏడాది మే 23న నమోదైన 280 గిగావాట్ల గరిష్ట విద్యుత్ డిమాండ్‌ను విజయవంతంగా నిర్వహించగలిగామని తెలిపారు. ప్రస్తుతం దేశ విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం 538 గిగావాట్లకు చేరుకోగా, అందులో 33 శాతం పునరుత్పాదక ఇంధన వనరుల నుంచే వస్తోందని చెప్పారు.పునరుత్పాదక ఇంధన రంగంలో 290 గిగావాట్ల స్థాపిత సామర్థ్యంతో భారత్ అమెరికాను అధిగమించిందని, సౌరశక్తి మరియు పవనశక్తి రంగాల్లో ప్రపంచంలో వరుసగా మూడో, నాలుగో స్థానాల్లో నిలిచిందని పేర్కొన్నారు.గత 12 సంవత్సరాల్లో ప్రధానమంత్రి మోదీ నాయకత్వంలో 3లో పేజీలో

## భక్తులకు మరింత నాణ్యమైన

# అన్నప్రసాదం అందించడమే టీటీడీ లక్ష్యం

- రైస్ మిల్లర్లతో సమావేశంలో టీటీడీ అదనపు ఈవో
- అన్న ప్రసాదాల నాణ్యతపై భక్తుల ప్రశంసలు



తిరుమల, జూన్ 09, మనం న్యూస్:కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వేంకటేశ్వరస్వామివారి దర్శనార్థం తిరుమలకు విచ్చేసే భక్తులకు అత్యుత్తమ నాణ్యతతో కూడిన అన్నప్రసాదాలు అందించడమే టీటీడీ ప్రధాన లక్ష్యమని టీటీడీ అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరి తెలియజేశారు. తిరుమలలోని శ్రీ పద్మావతి అతిథి గృహం సుధర్మ సమావేశ మందిరంలో మంగళవారం ఉదయం ఆయన ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలకు చెందిన రైస్, దాల్ మిల్లర్లతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భక్తుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని నాణ్యమైన ముడి దినుసుల సరఫరాలో ఎలాంటి రాజీ ఉండకూడదని స్పష్టం చేశారు. మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ అన్నప్రసాద కేంద్రంలో ఇటీవల భక్తుల నుంచి నిర్వహించిన అభిప్రాయ సేకరణలో దాదాపు 98 శాతానికి పైగా భక్తులు గతంతో పోల్చితే ప్రస్తుతం అందిస్తున్న అన్నప్రసాదం రుచి, నాణ్యత గణనీయంగా మెరుగుపడిందని పేర్కొన్నారని అదనపు ఈవో తెలిపారు.అలాగే సోమవారం రాత్రి రైస్ మిల్లర్లు స్వయంగా అన్నప్రసాద కేంద్రంలో భక్తులతో మాట్లాడి అభిప్రాయాలు తెలుసుకోగా, అధిక శాతం మంది భక్తులు అన్నప్రసాద నాణ్యత, రుచిపై పూర్తి సంతృప్తి వ్యక్తం చేసినట్లు వెల్లడించారు.

అభిప్రాయ సేకరణలో కొందరు భక్తులు అన్నప్రసాదంతో పాటు అదనంగా పప్పును కూడా వడ్డిస్తే మరింత బాగుంటుందని సూచించారని తెలిపారు. ఈ సూచనను సానుకూలంగా పరిగణించి, అందుకు ఉన్న అవకాశాలను పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను అదనపు ఈవో ఆదేశించారు.

టీటీడీ నూతనంగా ప్రవేశపెడుతున్న ఎంపానల్ వ్యవస్థ ద్వారా ముడి పదార్థాల కొనుగోలు ప్రక్రియలో పారదర్శకత, నాణ్యత ప్రమాణాలను మరింత పెంచేందుకు చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ఈ విధానం ద్వారా భక్తులకు అందించే అన్నప్రసాదం నాణ్యతను మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్లాలని లక్ష్యంగా పెట్టుకున్నామని చెప్పారు.

టీటీడీకి అవసరమైన వివిధ రకాల పప్పు దినుసులను కూడా దాల్ అసోసియేషన్ ద్వారా సరఫరా చేసే అంశంపై సమావేశంలో విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా టీటీడీ నియమ నిబంధనలకు అనుగుణంగా భక్తులకు అత్యుత్తమ నాణ్యత గల ఆహార పదార్థాలు అందించే దిశగా విధివిధానాలు రూపొందిస్తున్నామని అదనపు ఈవో చెప్పారు. ఈ అంశాన్ని టీటీడీ పాలక మండలి సమావేశంలో చర్చించి, త్వరలో తుది నిర్ణయం తీసుకుంటామని వెల్లడించారు. ఈ సమావేశంలో వేర్ హౌజ్ డిప్యూటీ ఈవో పద్మావతి,ప్రొక్యూర్ మెంట్ విభాగాధిపతి ఉమా శంకర్, క్యాటరింగ్ ప్రత్యేక అధికారి శాస్త్రి, ఇతర అధికారులు, ఆంధ్ర ప్రదేశ్, తెలంగాణకు చెందిన రైస్, దాల్ మిల్లర్లు పాల్గొన్నారు.

## బీసీ మంత్రి ని సన్మానించ్చిన బీసీ నాయకులు.



తిరుపతి మే 9 మనం న్యూస్ : బీసీ మంత్రి సవితమ్మను తిరుపతి కూటమి నాయకులు మర్యాదపూర్వకంగా కలసి దృశ్యాల వాళ్ళతో సన్మానించి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో తెలుగు దేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు మరియు రాష్ట్ర యాదవ కార్పొరేషన్ చైర్మెన్ గొల్ల నరసింహ యాదవ్, మాజీ ఎంపీ తిరుపతి పార్లమెంటు అధ్యక్షురాలు పనుబాకు లక్ష్మి,, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అలాగే సాధికార కమిటీ రాష్ట్ర సభ్యులు జగన్నాథం, ఆముదాల తులసీదాస్, జనసేన పార్టీ నాయకులు డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్, తిరుపతి పార్లమెంట్ కార్యదర్శి రేవతి, దేవర్ల శ్రీనివాసులు, తదితర స్థానిక బీసీ నాయకులు కలిసి మంత్రి సవితమ్మ తిరుపతికి విచ్చేసిన సందర్భంగా సన్మానించి



## మామిడి పరిశ్రమలను తనిఖీ చేసిన జాయింట్ కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్--!

పూతలపట్టు జూన్ 9మనం న్యూస్:పూతలపట్టు మండలంలోని మామిడి జ్యూస్ ఫ్యాక్టరీలను జిల్లా జాయింట్ కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్ మంగళవారం తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా జాయింటకలెక్టర్ సన్నిధి, గల్లా నాచురల్ ఫుడ్స్, అండ్ ఫేషియల్స్ గుజ్జు పరిశ్రమలను తనిఖీ చేయడం జరిగింది. సన్నిధి గుజ్జు పరిశ్రమ పూతలపట్టు ఐరాల , ఇతర మండల నుంచి తోతపురి కాయలు తీసుకోవాలని చెప్పడం జరిగింది.టోకెన్స్ ఇచ్చి ట్రాక్టర్లు తక్కువ సమయం లోనే అన్ లోడ్ అయ్యే విధంగా చూడాలని చెప్పడం జరిగింది.రైతులు కూడా పక్వానికి వచ్చిన కాయలు మాత్రమే కోసి గుజ్జు పరిశ్రమలకు తీసుకుని రావాలని సూచించారు. ఆయనతోపాటుజిల్లా ఉద్యాన అధికారి , చిత్తూరు సతీష్ మండల రెవెన్యూ అధికారి ఉదయ్ సంతోష్ . హార్ట్ కల్చరల్ అధికారిని లక్ష్మి ప్రసూన. రెవెన్యూ సిబ్బంది ఉద్యాన శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## బాలల భవిష్యత్తుకు పునాది- తొలి వెయ్యి రోజులు అత్యంత కీలకం: స్త్రీ శిశు సంక్షేమాధికారిణి సౌభాగ్యమ్మ




పిచ్చాటూరు జూన్ 9 మనం న్యూస్బాలల భవిష్యత్తుకు పునాది బిడ్డ పుట్టిన నాటినుండి తొలి వెయ్యి రోజులే కీలకమని స్త్రీ శిశు సంక్షేమ అధికారిని సౌభాగ్యమ్మ తెలిపారు. మంగళవారం పులియం గుంట జడ్పీ హైస్కూల్లో చిన్నారుల ఆరోగ్యం పై నవ చేతన రెండు రోజుల శిక్షణ కార్యక్రమం లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చిన్నారుల ఆరోగ్య అభివృద్ధి స్థితిని ఏఐ సాంకేతికతతో గుర్తించే విధానంపై అంగన్వాడి కార్యకర్తలు అవగాహన కలిగి ఉండాలన్నారు.0 నుండి ఆరు సంవత్సరాల మధ్య వయస్కు లైన చిన్నారు లకు ఆరోగ్యంపై తీసుకోవలసిన జాగ్రత్తలు అందించాల్సిన పోషక ఆహారంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. నవ చేతన పిల్లలు మొదటి 1000 రోజుల్లో మెదడు అభివృద్ధిలో సుమారు 80% మూడు సంవత్సరాలు లోపు వయస్సు అత్యంత కీలకం అన్నారు. పిల్లలపై పెట్టే పెట్టుబడి జీవితాంతం మంచి ఫలితాలు ఇవ్వడంతో పాటు విద్య ఆరోగ్యం సామాజిక నైపుణ్యాలు సత్ఫలితాలు ఇస్తుంది అన్నారు. ప్రపంచ వ్యాప్తంగా ఆమోదించబడిన బాల్యారంభ అభివృద్ధి, నర్సింగ్ కేర్ స్క్రీనింగ్ సూత్రాలను పరిగణంలోకి తీసుకొని ప్రాంతీయ భాష లక్ష్యాలకు అనుగుణంగా డిజిటల్ స్క్రీనింగ్ రూపొందించబడింది అన్నారు. అనంతరం చిన్నారుల ఆరోగ్యంపై నవచేతన ర్యాలీ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో స్థానిక పీహెచ్సీ డాక్టర్ ధనుష్, సి హెచ్ ఓ శివయ్య, అంగన్వాడీ సూపర్వైజర్లు బజావతి, సుమతి, వైద్య సిబ్బంది భవిత టీచర్స్ అంగన్వాడీ కార్యకర్తలు, భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## జె ఇ ఇ అడ్వాన్స్డ్ టాపర్స్ కు అభినందించిన జిల్లాకలెక్టర్.



తిరుపతి విద్య , మే 8 మనం న్యూస్ : జె ఇ ఇ, ఇఅడ్వాన్స్డ్ 2026 పరీక్షలో ఓపెన్ కేటగిరీ లో టాప్ ర్యాంకులు సాధించిన స్థానిక నారాయణ విద్యాసంస్థల విద్యార్థులను జిల్లా కలెక్టర్ డాక్టర్ . వెంకటేశ్వర్ అభినందించారు.నారాయణ డీ జీ ఎమ్ కొండలరావు, కోర్ డీన్ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఉత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులు కలెక్టర్ ను కలిసిన సందర్భంగా,వెల్దుర్తి హర్షిత్ జాతీయ స్థాయిలో 15 వ ర్యాంకుతో రాష్ట్ర స్థాయిలో టాపర్ గా నిలవడం జిల్లాకు గర్వకారణమని ప్రత్యేకంగా అభినందించారు. అంతేకాకుండా మొదటి వెయ్యి లోపు ఓపెన్ కేటగిరీ లో ఐదు ర్యాంకులు సాధించి, జిల్లా నుంచి దాదాపు వందకు పైగా విద్యార్థులను జాతీయ స్థాయి విద్యాసంస్థలైన ఐఐటీ , నీట్ లలో సీట్లు సాధించడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా,విద్యార్థులను,వారికీ బోధించిన అధ్యాపకులను, కలెక్టర్ శాలువాతోసత్కరించారు.కలెక్టర్ ను కలిసిన వారిలో అధ్యాపకులు ఫణీంద్ర చౌదరి,విజయ్ కుమార్,వెంకట్ కిరణ్,చిట్టిబాబు,దుర్గాప్రసాద్, డీన్లు వేణుగోపాల్, సురేష్, ప్రిన్సిపాల్ సుధాకర్, ఎ. జి యమ్ గోపీచంద్ లు ఉన్నారు.




## కేంద్రమంత్రి ప్రహ్లాద్ జోషికి ఘన స్వాగతం

తిరుపతి జూన్ 9 మనం న్యూస్ :తిరుపతి పర్యటనకు విచ్చేసిన కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషికి మంగళవారం ఉదయం తిరుపతి రైల్వేస్టేషన్లో కూటమి నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. రాష్ట్ర మంత్రి గొట్టిపాటి రవికుమార్ తిరుపతి ఎమ్మెల్యే ఆరని శ్రీనివాసులు బిజెపి నాయకులు గుండాల గోపీనాథ్ రెడ్డి, టిటిడి బోర్డు సభ్యులు భాను ప్రకాష్ రెడ్డి తదితరులఆధ్వర్యంలో మంత్రికి ఘనంగా స్వాగతం పలికి సత్కరించారు. ఈ సందర్భంగా మంత్రి రాష్ట్రంలో కూటమి ప్రభుత్వ పాలనపై నాయకులతో చర్చించారు. ఈ కార్యక్రమంలో స్థానిక బిజెపి నాయకులు మస్తాన్ తొండమనాటి సుబ్రహ్మణ్యం రెడ్డి అనిల్ రెడ్డి దస్తగిరి దీపక్ యాదవ్ పార్థసారథి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ అభయ హస్త ఆంజనేయ స్వామి 4వ వార్షికోత్సవము





పూతలపట్టు జూన్ 9 మనం న్యూస్:శ్రీ అభయ హస్త ఆంజనేయస్వామి నాలుగవ వార్షికోత్సవం కార్యక్రమం బుధవారం పూతలపట్టు మండలం పి. కొత్తకోట సమీపన చవటపల్లి జాతీయ రహదారి పక్కన 52 అడుగు ఎత్తులో గల ఆంజనేయ స్వామికి ప్రత్యేకమైన పూజలు నిర్వహిస్తున్నట్లు ధర్మకర్త వెంకటేశులు, ప్రధాన అర్చకులు స్వామి బాలాజీ, గ్రామస్తులు తెలియజేశారు. ఉదయం 11:30 నిమిషాలకు సీతారాముల కళ్యాణం ఉత్సవం7:30 గంటలకు హనుమంత వాహనంపై సీతారాముల ఊరేగింపు జరుగుతున్నట్లు తెలియజేశారు. అదేవిధంగా అక్కడకొచ్చిన భక్తులందరికీ మధ్యాహ్నం 12 గంటలకు తిరిగి సాయంత్రం 7:30 నిమిషాలకు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.భక్తి గీతాలు కోలాట కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు పేర్కొన్నారు. అనంతరం సకల దేవతల అనుగ్రహం కొరకు మహా గణపతి పూజ, నిరసిస్తున్నట్లు తెలియజేశారు. అభయ ఆంజనేయ పంచముఖ ఏకముకహనుమంతు మహా కుంభ ప్రార్థన జరుగుతుందన్నారు. హోమం,లక్ష్మీనారాయణ జపం, మహా పూర్ణాహుతి, కుంభ ప్రోక్షణ ,అభిషేకం, అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదం తెలిపారు ఆంజనేయ స్వామి మహోత్సవానికి సీతారాముల ఊరేగింపులో భక్తులందరూ పాల్గొని తీర్థప్రసాదాలు తీసుకోవాలని ఆయన కోరారు.

## కూరగాయల మార్కెట్‌ను పరిశుభ్రంగా ఉంచండి

- కమిషనర్ (ఎఫ్.ఏ.సి.) శారదా దేవి.



కూరగాయల మార్కెట్లను మరింత పరిశుభ్రంగా ఉంచాలని నగరపాలక సంస్థ కమిషనర్ (ఎఫ్.ఏ.సి) శారదా దేవి అధికారులకు, నిర్వాహకులకు సూచించారు. ఆపరేషన్ క్లీన్ స్వీప్ లో భాగంగా మంగళవారం నగరంలోని జయనగర్, పరసాల వీధి, చింతకాయల వీధి తదితర ప్రాంతాల్లో జరుగుతున్న పారిశుధ్య పనులను పరిశీలించారు. కాగా జయ నగర్ కాలనీలో కాలువలు పాడైపోయాయని ప్రజలు కమిషనర్ ను కోరగా వాటిని వెంటనే బాగు చేయాలని అధికారులకు చెప్పారు. నగరంలోని అన్ని ప్రధాన కాలువల్లో షిల్టు తీపించి శుభ్రంగా ఉంచాలని అధికారులకు సూచించారు. నగరంలో ఎక్కడా కూడా చెత్తకుప్పలు లేకుండా పారిశుధ్య సిబ్బంది తొలగించాలని సూచించారు. రామచంద్ర పుష్కరిణి చుట్టూ ఎక్కడ చెత్త వేయకుండా చూడాలని తెలిపారు. పరసాల వీధిలోని మార్కెట్లో సమస్యలను వ్యాపారులు కమిషనర్ దృష్టికి తీసుకువచ్చారు. రాత్రి వేళల్లో అనుమానితులు గోడదూకి మార్కెట్లోకి వస్తున్నారని, ప్రహరీ గోడ ఎత్తు పెంచాలని కోరారు. మార్కెట్ లోకి ప్రజలు ఎక్కువగా వస్తుంటారని చెత్తను ఎప్పటికప్పుడు తొలగించి శుభ్రంగా ఉంచుకోవాలని నిర్వాహకులను ఆదేశించారు. తన దృష్టికి తీసుకు వచ్చిన స్థానికుల సమస్యలను పరిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ అమరయ్య, హెల్త్ ఆఫీసర్ యువ అన్వేష్, డిఈ లు మధు, లలిత, శానిటేషన్ సూపర్వైజర్లు చెంచయ్య, సుమతి, పారిశుధ్య సిబ్బంది ఉన్నారు.

## బాల్య వివాహాలు నిషేధంపై అవగాహన కార్యక్రమం

- బాల్య వివాహాలు చట్ట రిత్యానేరం: ఐసిడిఎస్ సూపర్వైజర్ మంజుల



పూతలపట్టు జూన్ 9 మనం న్యూస్:ఇాల మండలంలోని వై.ఎస్. గెట్ వద్ద కిశోరి వికాసం సమ్మర్ ప్రోగ్రాం సెషన్-12 మంగళవారం విజయవంతంగా నిర్వహించబడింది అని ఐరాల మండలం ఐ. సి. డి. ఎస్. సూపర్వైజర్ మంజుల తెలిపారు. ఈ కార్యక్రమం ఐ. సి. డి.ఎస్. ఐరాల ప్రాజెక్ట్ ఆఫీసర్ సి.డి.పి.ఓ. నిర్మల ఆధ్వర్యంలో జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో "పిల్లల గ్రామ సభ – బాలికల భద్రత, బాల్య వివాహాల నిరోధం, బాలికల రక్షణ గ్రామస్థాయి నిర్ణయాలు" అనే అంశాలపై ప్రత్యేక అవగాహన కల్పించబడిందని పేర్కొన్నారు.కిశోర బాల, బాలికలకు బాల్య వివాహాల నివారణ, బాల్య వివాహాల నిషేధ చట్టం, పోక్సో , చట్టం గురించి వివరించారు. అలాగే బాల్య వివాహాలు జరిగే పరిస్థితుల్లో వాటిని ఎలా అడ్డుకోవాలి, ఎలాంటి చర్యలు తీసుకోవాలి అనే అంశాలపై బాల, బాలికలతో రోల్ ప్లే కార్యక్రమం నిర్వహించి వారిచేతనే పరిష్కార మార్గాలను ప్రదర్శింపజేశారు. ఈ కార్యక్రమం ద్వారా పిల్లలలో చట్టాలపై అవగాహనతో పాటు తమ హక్కుల పరిరక్షణపై చైతన్యం పెంపొందించబడింది.ఈ కార్యక్రమం ఐసీడీఎస్ సీడీపీవో జి. నిర్మల ఆధ్వర్యంలో నిర్వహించబడింది. కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్వైజర్ మంజుల, డీసీపీయూ స్టాఫ్ కౌన్సిలర్ ఉషా, సోషల్ వర్కర్ ఎం.బి. ఉమాదేవి, ఎం.ఎస్. కే. శ్వేత, అంగన్‌వాడీ కార్యకర్త రాధారాణి పాల్గొన్నారు.

# మధుమేహ వ్యాధిని అదుపు చేసే అల్లనేరేడు పండ్లు

- చక్కెర శాతం నియంత్రణ.. జీర్ణ క్రియ మెరుగు
- గ్యాస్ ఎసిడిటీ.. రక్తహీనత నివారణ





తిరుపతి జూన్ 9 మనం న్యూస్ : ప్రపంచవ్యాప్తంగా చక్కెర వ్యాధితో బాధపడేవారు లక్షల సంఖ్యలో ఉన్నారు. అయితే భారతదేశంలో ఐదో స్థానంలో ఉన్నారనేది శాస్త్రజ్ఞుల అంచనా. అయితే చక్కెర వ్యాధిగ్రస్తులు ఆలోపతి ఆయుర్వేదం హోమియోపతి నాటు వైద్యం తదితర పద్ధతుల ద్వారా వ్యాధి నిరోధక చర్యలు తీసుకుంటున్నారు వైద్యుల సలహా మేరకు. అయితే వీరికి ఆహారపు అలవాటు నియంత్రణ చాలా ముఖ్యం. మార్కెట్లో లభ్యమయ్యే అనేక రకాల పళ్ళు తినడం ద్వారా వీరికి చక్కెర శాతం పెరిగే అవకాశం ఉంది. ఇందులో అల్ల నేరేడు పండు తినడం ద్వారా చక్కెర వ్యాధిగ్రస్తులకు చక్కెర శాతం నియంత్రణ జరిగే అవకాశాలు ఉన్నాయని వైద్యులు ప్రకటిస్తున్నారు. గ్రామీణ ప్రాంతాలలోనూ అటవీ ప్రాంతాలలో ఈ పళ్ళు గల చెట్లు విస్తారంగా ఉన్నాయి. గ్రామీణ ప్రజలు వాటిని తీసుకువచ్చి పట్టణాలలో నగరాలలో విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. కొందరు వీటిని తమ వృత్తిగా భావించి ప్రతిరోజు వేసవికాలంలో తిరుపతి చిత్తూరు తదితర ప్రాంతాల ప్రజలు వీటిని కొనుగోలు చేసుకుని తిరుపతి మదనపల్లి శ్రీకాళహస్తి పుంగనూరు నగిరి చిత్తూరు పలమనేరు వంటి ప్రాంతాలలో విక్రయిస్తూ జీవనం గడుపుతున్నారు. తిరుపతి నగరంలోని తిరుచానూరు అప్పలాయగుంట రోడ్డు పచ్చికాపలం రోడ్డు మహతి మార్కెట్ పూల వీధి నాలుగు కాళ్ల మండపం తదితరుప్రాంతాలలో గంపల్లోనూ తోపుడుబండ్లలోనూ నేరేడు బడులు విక్రయిస్తున్నారు. వీటి జర కిలో ₹100 నుంచి 2500 వరకు ఉంది. నేరేడు బండ్లు వేసవి కాలంలో లభించే అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాలు ఉన్న పండ్లు. ఈ పండ్లు మధుమేహ వ్యాధిని అదుపులో ఉంచడంతోపాటు జీర్ణ క్రియ ప్రక్రియలో సహాయపడతాయి డయాబెటిస్ రక్తంలో చక్కెర స్థాయిలను అదుపులో ఉంచడానికి అలాగే ఇన్సులిన్ సున్నితత్వాన్ని పెంచడానికి ఇవి అద్భుతంగా పనిచేస్తాయి అలాగే కడుపులో గ్యాస్ ఎసిడిటీ వంటి సమస్యలను తగ్గిస్తాయి. ఈ పండ్ల లో ఉండే ఐరన్ ఎర్ర రక్త కణాలను వృద్ధిచేసి

# పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గించాల్సిందే

- జిల్లా కేంద్రంలో వామపక్షాల రాస్తారోకో




మదనపల్లె, జూన్ 09,మనం న్యూస్:కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అడ్డగోలుగా పెంచిన పెట్రోల్, డీజిల్ ధరలను తక్షణమే తగ్గించాలని డిమాండ్ చేస్తూ అన్నమయ్య జిల్లా కేంద్రం మదనపల్లి పట్టణంలో అనిబిసెంట్ కూడలి నందు రహదారిపై మంగళవారం సిపిఎం, సిపిఐ, ఇతర వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు. ఈ నిరసన కార్యక్రమంలో వామపక్షాల ముఖ్య నాయకులు, కార్యకర్తలు, సామాన్య ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి రోడ్డుపై బైఠాయించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఆందోళన కారణంగా రహదారికి ఇరువైపులా వాహనాలు నిలిచిపోయి ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడింది. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి పి.శ్రీనివాసులు, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి టి.కృష్ణప్ప మాట్లాడుతూ కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్పొరేట్ కంపెనీలకు రూ. కోట్ల లాభాలు చేకూరుస్తూ, సామాన్య ప్రజలపై మాత్రం మోయలేని భారాలు మోపుతోందని మండిపడ్డారు. మే నెలలో కేవలం 11 రోజుల్లో కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం నాలుగుసార్లు డీజిల్, పెట్రోల్ ధరలను పెంచడం జరిగిందని విమర్శించారు. మే నెలలో జరిగిన ఐదు రాష్ట్రాల ఎన్నికల ఫలితాల అనంతరం ఈ రేట్లను పెంచడం జరిగిందని విమర్శించారు. మోడీ ప్రభుత్వం తన 12 సంవత్సరాల పాలన వైఫల్యాన్ని కప్పిపుచ్చుకోవడానికి ఇరాన్ పై అమెరికా, ఇజ్రాయిల్ చేస్తున్న దురాక్రమణ యుద్ధాన్ని సాకుగా చూపి ప్రజలపై కోలుకోలేని విధంగా భారారు మోపుతున్నారని విమర్శించారు. ఈ ఖరీఫ్ సీజన్లో ఎరువుల ధరలు భారీగా పెరగడంతో పాటు కొరత తీవ్రమయ్యే పరిస్థితి ఏర్పడిందని అన్నారు. దేశంలో ధరలు పెరగడానికి అమెరికా ఇజ్రాయిల్ దేశాదినేతలేనని అన్నారు. ఆ నేతలతో నరేంద్ర మోడీ స్నేహం చేస్తూ దేశ ఆర్థిక వ్యవస్థను తీవ్ర నష్టం చేస్తున్నారని విమర్శించారు. దేశానికి నష్టం జరుగుతున్న యుద్ధాన్ని ఆపమని మాత్రం నరేంద్ర మోడీ చెప్పడం లేదని విమర్శించారు. ధరలు పెరగడం వలన దేశంలో నిత్యవసర సరుకుల ధరలు విపరీతంగా పెరిగిపోతున్నాయని విమర్శించారు. చౌకగా ఆయిల్ దొరికే రష్యా నుండి కొనకుండా కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం నిలిపివేసిందని అన్నారు. అమెరికా ఏది చెబితేది అది వినే స్థితిలో నరేంద్ర మోడీ ప్రభుత్వం ఉందని విమర్శించారు. కేజీ బేసిన్ సమురులో రాష్ట్రానికి వాటా ఇవ్వాలని డిమాండ్ చేశారు. పెంచిన పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. పెంచిన ఇంధన ధరలను తగ్గించేంత వరకు తమ ఉద్యమం ఆగేది లేదని స్పష్టం చేశారు. అలాగే, రాష్ట్రంలోని టిడిపి కూటమి ప్రభుత్వం కూడా దేశంలో ఎక్కడా లేని విధంగా పెట్రోల్, డీజిల్ ధరలను అదనంగా పెంచేసి ప్రజలను ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తోందని ధ్వజమెత్తారు. ప్రజల నడ్డి విరుస్తున్న పాలకులకు పరిపాలించే అర్హత లేదని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో సిపిఎం నాయకులు

# విశాఖ స్టీల్ ప్లాంట్‌లో ఘోర ప్రమాదం అత్యంత బాధాకరం..

- మృతుల కుటుంబాలకు కోటి రూపాయలు, క్షతగాత్రులకు రూ.50 లక్షల పరిహారం ఇవ్వాలి.
- నిస్సార్ అహమ్మద్ డిమాండ్
- కూటమి ప్రభుత్వ పర్యవేక్షణ లేకపోవడమే ప్రమాదాలకు కారణం



మదనపల్లె, జూన్ 09,మనం న్యూస్"విశాఖ స్టీల్ ప్లాంట్‌లో జరిగిన ఘోర ప్రమాదంలో పలువురు కార్మికులు మృతి చెందడం పట్ల మదనపల్లె వైస్సార్సీపీ సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మంగళవారం మదనపల్లె అవెన్యూ రోడ్డు లోని వైస్సార్సీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో మున్సిపల్ మాజీ వైస్ ఛైర్మన్ జింక వెంకట చలపతి, మేధావుల ఫోరం రాష్ట్ర కార్యదర్శి విఎస్.రెడ్డి తోకలిసి మాట్లాడారు. నిస్సార్ అహమ్మద్ మాట్లాడుతూ విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ లోని స్టీల్ మెల్టింగ్ షాప్-2 (SMS-2)లో హాట్ మెటల్ బకెట్లు కూలిపోవడంతో లిక్విడ్ స్టీల్ కార్మికులపై పడటం వల్ల విలువైన ప్రాణాలు కోల్పోవడం అత్యంత విషాదకరమని పేర్కొన్నారు. ఈ ప్రమాదంలో మృతి చెందిన కార్మికుల కుటుంబాలకు ఆయన ప్రగాఢ సానుభూతి తెలిపారు. కుటుంబ పెద్దలను కోల్పోయిన బాధిత కుటుంబాలకు భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని ప్రార్థించారు. ప్రమాదంలో గాయపడిన కార్మికులకు అత్యుత్తమ వైద్య సేవలు అందించి, వారి ప్రాణాలను కాపాడేందుకు అన్ని చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ ప్రమాదంలో ఎనిమిది మంది మృతి చెందడం బాధకరం అని వారి కుటుంబాలకు ప్రభుత్వం రూ.కోటి పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా గాయపడిన వారికి రూ.50 లక్షల పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం కేవలం రూ.25 లక్షలు పరిహారం ప్రకటించడాన్ని తప్పు పట్టారు. జగన్మోహన్ రెడ్డి సిఎంగా వున్న సమయంలో పాలిమర్ ఫ్యాక్టరీలో ప్రమాదం జరిగితే రూ.కోటి పరిహారం ఇచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. పారిశ్రామిక సంస్థల్లో కార్మికుల భద్రతకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాల్సిన అవసరం ఉందని, భద్రతా ప్రమాణాల అమలులో ఎటువంటి నిర్లక్ష్యానికి తావు ఉండకూడదని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం ప్రయివేటుపరం చేయాలని చూస్తూ తీవ్ర వ్యతిరేకత రావడంతో అరకొర సిబ్బందితో స్టీల్ ప్లాంట్ నడుపుతోందని అన్నారు. ఉన్న సిబ్బంది అదనపు పని భారంతో తీవ్ర ఆందోళన మధ్య పని చేస్తున్నారని అన్నారు. సిబ్బందిని పెంచి వైజాగ్ స్టీల్ ప్లాంట్ కు పూర్వవైభవాన్ని తీసుకురావాలని సూచించారు. భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా కట్టుదిట్టమైన భద్రతా చర్యలు అమలు చేయాలని సూచించారు.

# హాస్టళ్లు, గురుకులాల నిర్వహణలో ఆరోపణలకు, విమర్శలకు ఆస్కారమివ్వొద్దు

- రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత
- విద్యార్థులు వచ్చేనాటికి హాస్టళను, గురుకులాలను శుభ్రం చేయండి
- బీసీ బిడ్డల ఉన్నత విద్యే కూటమి లక్ష్యం
- రెండు ఉచిత నీట్, ఐఐటీ శిక్షణ కేంద్రాల ఏర్పాటు
- ఆప్కో, లేపాక్షి షో రూమ్ ల్లో అమ్మకాలు పెంచండి
- బీసీ సంక్షేమ, చేనేత, జౌళి శాఖాధికారుల సమీక్షలో మంత్రి సవిత



తిరుపతి : రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న బీసీ హాస్టళ్లు, గురుకులాల నిర్వహణలో ఆరోపణలకు, విమర్శలకు తావివ్వకుండా నిర్వహించాలని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత ఆదేశించారు. ఆప్కో, లేపాక్షి షో రూమ్ ల్లో అమ్మకాలు పెంచాలని, చేనేతలకు, హస్త కళాకారులకు రోజూ ఉపాధి కల్పించాలనేది కూటమి ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. స్థానిక పద్మావతి గెస్ట్ హౌస్ లో బీసీ సంక్షేమ, ఆప్కో, లేపాక్షి అధికారులతో మంత్రి సవిత మంగళవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఆయా శాఖల వారీగా చేపడుతున్నఅభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ శాఖాధికారులతో మాట్లాడుతూ, కొద్ది రోజుల్లో నూతన విద్యా సంవత్సరం ప్రారంభం కానుందన్నారు. విద్యార్థులు హాస్టళ్లలో చేరేలోగా, తరగతి గదులను, విశ్రాంతి గదులను, మరుగుదొడ్లను, బాత్ రూమ్ లను శుభ్రం చేయాలన్నారు. హాస్టళ్లు, గురుకులాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలన్నారు. హాస్టళ్లు, గురుకుల్లాల్లో చేరే విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలన్నారు. బీసీ బిడ్డలకు ఉన్నత విద్య అందించాలన్నది సీఎం చంద్రబాబునాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఈ లక్ష్య సాధనలో భాగంగా బీసీ హాస్టళ్లు, గురుకులాల్లో అత్యధిక మంది విద్యార్థులను చేర్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. బీసీ విద్యార్థులకు ఉన్నత విద్య అందించాలన్న లక్ష్యంలో భాగంగా ఐఐటీ, నీట్ కు ఉచిత శిక్షణ అందజేయనున్నామన్నారు. విశాఖ, టేకులోడు ఎంజేపీ స్కూళ్లలో రెండు ఉచిత నీట్, ఐఐటీ శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేయనున్నామన్నారు. బాలురకు, బాలికలకు వేర్వేరుగా ఈ శిక్షణా తరగతులు నిర్వహించనున్నామని, వచ్చే విద్యా సంవత్సరం నుంచే ఈ శిక్షణా తరగతులు ప్రారంభించనున్నామని మంత్రి సవిత వెల్లడించారు.

**ఆరోపణలకు ఆస్కారమివ్వొద్దు...**

గతేడాది బీసీ హాస్టళ్ల వార్డెన్లపై విపరీతమైన ఆరోపణలు, విమర్శలు వెల్లువెత్తాయని మంత్రి సవిత ఆవేదన వ్యక్తంచేశారు. ఇది క్షమించరాని నేరమన్నారు. భవిష్యత్తులో బీసీ హాస్టళ్లు, గురుకులాల నిర్వహణపై ఎటువంటి ఆరోపణలు వస్తే సహించేది లేదన్నారు. సంబంధిత వార్డెన్లు, ప్రిన్సిపాళ్ల చర్యలు తీసుకుం టామని స్పష్టంచేశారు. హాస్టళ్లు, గురుకులాల్లో మెనూ సక్రమంగా అమలు చేయాలన్నారు. రాబోయే స్థానిక ఎన్నికల సంస్థల నేపథ్యంలో వార్డెన్లు, ఎంజేపీ గురుకులాల ప్రిన్సిపాల్లు అమరింత అప్రమత్తంగా ఉండాలన్నారు. అధికార పార్టీ నాయకులతో పాటు ప్రతిపక్షాలు సైతం హాస్టళ్లను, గురుకులాలను సందర్శించి నిర్వహణ బాగోలేదంటూ మీడియాకు లికేజీ ఇచ్చు ప్రమాదముందని హెచ్చరించారు. త్వరలో మెస్ ఛార్జీలు పెంచనున్నామని, బాధ్యతాయుతంగా మెలగా లని వార్డెన్లు, ప్రిన్సిపాళ్ల కు మంత్రి సవిత దిశా నిర్దేశం చేశారు.

**అమ్మకాలు పెంచండి..**

అనంతరం చేనేత, హస్త కళల అధికారులతో మంత్రి సవిత కీలక భేటీ నిర్వహించారు. తిరుపతి జిల్లాలో ఎన్ని ఆప్కో, లేపాక్షి షో రూమ్ లున్నాయన్నారు. ఆయా షో రూమ్ ల్లో అమ్మకాలు పెంచేలా చర్యలు తీసువాలని ఆదేశించారు. లేపాక్షి షో రూమ్ ల నిర్వహణకు తరంగా అనే యాప్ అనే ఆధారాత వ్యవస్థను సిద్ధం చేశామ్నారు. ఏనాటి అమ్మకాలను ఆనాడే ఈనాటి నుంచే చర్యలు తీసుకోవాలని మంత్రి సవిత స్పష్టంచేశారు. తిరుపతి పర్యటనకు వచ్చిన మంత్రి సవితను పలువురు బీసీ సంఘ ప్రతినిధులు కలిశారు. బీసీల సంక్షేమానికి ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చినందుకు మంత్రి సవితకు ధన్యవాదాలు తెలియజేసి, సత్కరించారు. మరికొన్ని సమస్యలు ఉన్నాయని, వాటిని కూడా పరిష్కరించాలని కోరారు.

## ఖేతీ బచావో అభియాన్ కార్యక్రమంపై రైతులకు అవగాహన.



కలికిరి జూన్ 9 మనం న్యూస్ : కేంద్ర మరియు రాష్ట్ర వ్యవసాయ మంత్రిత్వ శాఖ, మరియు భారతీయ వ్యవసాయ పరిశోధన మండలి వారి సూచనల మేరకు (ఖేతీ బచావో అభియాన్) పొలాల సంరక్షణ పై ప్రత్యేక కార్యక్రమాన్ని దేశ వ్యాప్తంగా జూన్ ఒకటవ తేదీ నుండి 30 వరకు వివిధ గ్రామాల్లో చేపడుతున్నారు. ఇందులో భాగంగా అన్నమయ్య జిల్లా నందు వివిధ గ్రామాల్లో ఖేతీ బచావో అభియాన్ కార్యక్రమాన్ని కృషి విజ్ఞాన కేంద్రము, కలికిరి, సమన్వయకర్త, డాక్టర్ కె. మంజుల వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. కలకడ మండలంలోని ముడియంవారిపల్లిలో మంగళవారం పొలం సంరక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. డా: జి. పి. లీలావతి, మృత్తిక విభాగం శాస్త్రవేత్త తిరుపతి వ్యవసాయ పరిశోధన స్థానం, వారు మాట్లాడుతూ అవసరానికి మించి రసాయన ఎరువులు వాడడం వలన నేల ఆరోగ్యం క్షీణిస్తుందని, అలానే రైతుకీ పెట్టుబడి ఖర్చు కూడా ఎక్కువ అవుతుంది, కనుక భూసార పరీక్ష ఆధారంగా ఎరువులు వినియోగించాలని, పంట మార్పిడి పాటించాలని మరియు వివిధ రకాల పచ్చి రొట్ట పంటలు, జీవన ఎరువులు వాడాలని సూచించారు. అంతర పంటలు, ప్రత్యామ్నాయ పంటలు అయిన పెసర , మినుము, ఆముదం, కంది, రాగులు , కొర్రలు పండించు కోవాలని తద్వారా నేల ఆరోగ్యం వృద్ధి చెందడమే కాకుండా రైతుకు నికర ఆదాయం పెరుగుతుందని డా. కె. మాధురి కేవీకే, విస్తరణ శాస్త్ర వేత్త తెలియచేశారు.డా; వై. పీరు సాహెబ్, సస్య రక్షణ శాస్త్రవేత్త మాట్లాడుతూ రైతులు సేంద్రీయ వ్యవసాయ పద్ధతులు ఆచరించి తక్కువ ఖర్చుతో నాణ్యమైన పంట దిగుబడులు పొందవచ్చునని తెలిపారు. రైతు జగదీష్ సాగు చేస్తున్న వేరుశనగ పొలం పరిశీలించి, మొదలు కుళ్లు ఆశించిందని , నివారణ చర్యలను సూచించారు.

## పి ఈ .ఎస్ ఆసుపత్రి నందు వృధాప్య మరియు ఉపశమన సంరక్షణ వైద్య సేవలు



కుప్పం జూన్9 మనం న్యూస్:కు ప్పం పి ఈ ఎస్ స్పెషలిటీ ఆసుపత్రి నందు వృధాప్య మరియు ఉపశమన సంరక్షణవైద్యసేవలను ఈ నెల 10 వ తేదీ నుండి ప్రజలకు అందుబాటులో ఏర్పాటు చేసినట్లు ఆసుపత్రియాజమాన్యం తెలియజేసింది.ఈ సందర్భంగా మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ సుబ్రమణ్య ఎస్ కె మాట్లాడుతూ వృధులలోవయసురీత్యా అనేక ఆరోగ్య సమస్యలు ఏర్పడుతాయని తగిన సమయంలో వాటిని గుర్తించి చికిత్సపొందడం ద్వారా ఉపశమనం పొందవచ్చునని తెలియజేసారు. ఇందుకోసం పి ఈ ఎస్ స్పెషలిటీఆసుపత్రి నందు జేరియాట్రిక్ మరియు పాలియేటివ్ కేర్ (వృధాప్య మరియు ఉపశమన సంరక్షణ)వైద్య నిపుణులుడాక్టర్ అనిల్ కుమార్ ద్వారా ప్రతి సోమ, బుధ, శుక్ర వారాలలో ఉదయం10 గంటల నుండి మధ్యాహ్నం 1.00 గంటల వరకు వైద్య సేవలు పొందవచ్చునని 60సంవత్సరాలు పైబడిన వృద్ధుల శారీరక, మానసిక, సామజిక పరీక్షలు, నడక అసమతుల్యత, జ్ఞాపకశక్తి మందులు వినియోగం, రక్తపోటు, చక్కర వ్యాధి, క్యాన్సర్ మరియు ఇతర దీర్ఘకాలిక వ్యాధుల నొప్పినివారణ, రోగి మరియు సంరక్షకుల మానసిక సంరక్షణ సూచనలు మొదలగు వృధాప్య మరియుఉపశమన సంరక్షణ వైద్య సేవలను రోగులు పి ఈ ఎస్ స్పెషలిటీ ఆసుపత్రి రూమ్ నెంబర్ 05"నందువైద్యసేవలు పొందవచ్చునని తెలియజేసారు.అలాగే 60 సంవత్సరములు పైబడిన ప్రతి ఒక్కరు తమయొక్క ఆరోగ్య సంరక్షణ కోసం పి ఈ ఎస్ఆ సుపత్రి వైద్యుల ద్వారా వైద్యసేవలు పొందగలరని తెలియజేసారు.

## ఆగి ఉన్న కారు డ్రైవర్ మరొక కారు ఢీకొని వ్యక్తిమృతి

బంగారుపాళ్యం జూన్ 9 మనం న్యూస్ బెంగళూరు చెన్నై హైవే రోడ్ సమీపున సోమవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తి మృతి చెందాడు. పోలీసుల కథలు మేరకు వివరాలు ఎలా ఉంది. బెంగళూరు నుండి చెన్నై వైపు వెళ్తున్న కారు హైవే సమీపమున చరణ్ దాబా దగ్గర కారు డ్రైవర్ ఆగి పంచరు వేసుకుంటూ ఉండగా ఎనకవైపు నుండి మరో కారు అతివేగముగా కారు ఢీకొని సమీపంలో కారు డ్రైవర్ రాజ్ కుమార్. 42. తండ్రి చంగప్ప. తిరుపతి జిల్లా బహిరంగ పట్నం. నివాసం ఉన్నట్లు పోలీసులు తెలిపారు. మృతి చెందిన రాజ్ కుమార్. 108 వాహనం ద్వారా బంగారు పాలెం ప్రభుత్వ ఆసుపత్రి తరలించి పోస్ట్ నిమిత్తం నిర్వహిస్తున్నట్లు పోలీసులు తిడతారు.

## పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం...!ఎంఈఓ సత్యనారాయణ

- శుభ్రతగల రుచికరమైన మెనూ ను అందించాలి -ఎం ఈ ఓ 2గోపినాధ్
- టాటా ట్రస్ట్, విజయ వాహిని చారిటబుల్ ట్రస్ట్ సహకారంతో ప్రభుత్వ బడులలో మధ్యాహ్న భోజన పథకం



చిన్నగొట్టిగల్లు జూన్ 8మనం న్యూస్:పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమవుతుందని చిన్నగొట్టిగల్లు మండల విద్యాశాఖ అధికారి సత్యనారాయణ అన్నారు. మంగళవారం టాటా ట్రస్ట్ సహకారంతో విజయవాహిని చారిటబుల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చిన్నగొట్టిగల్లు ఎంపీపీ స్కూల్ నందు కుక్ కమ్ హెల్పర్స్‌కు బలవర్ధకమైన ఆహారం పై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. కుక్ కమ్ హెల్పర్స్‌కు పోషకాహారం యొక్క ప్రాముఖ్యత, బలవర్ధకమైన ఆహార పదార్థాల వినియోగం మరియు వాటి ద్వారా లభించే ఆరోగ్య ప్రయోజనాలపై పూర్తి అవగాహన కల్పించారు.శిక్షణ కార్యక్రమంలో భాగంగా కుక్ కమ్ హెల్పర్స్‌కు మధ్యాహ్న భోజన పథకం మెనూ ప్రకారం పోషకాహారంతో కూడిన వివిధ రకాల వంటకాలను తయారుచేసే విధానాలపై అవగాహన కల్పించారు. అదేవిధంగా, ఎం ఈ ఓ 2గోపినాధ్ మాట్లాడుతూ పాఠశాల విద్యార్థులకు శుభ్రమైన, నాణ్యమైన మరియు పోషక విలువలు కలిగిన భోజనాన్ని అందించాల్సిన అవసరాన్ని గురించి వివరించారు.అదేవిధంగా ఫోర్టిఫైడ్ కు సంబంధించిన బియ్యం, ధాన్యాలు, నూనె, పాలు వంటి బలవర్ధకమైన ఆహార పదార్థాలు గురించి వివరించారు . అలాగే ప్యాకెట్లపై ఉండే "+ఎఫ్ లోగో ద్వారా ఫోర్టిఫైడ్ ఆహారాలను ఎలా గుర్తించాలో, వాటిని సరైన పద్ధతిలో వండడం ద్వారా పోషక విలువలు కోల్పోకుండా ఎలా వినియోగించాలో వివరించారు.ఈ శిక్షణను విజయవాహిని చారిటబుల్ ఫౌండేషన్ తరఫున ప్రోగ్రామ్ అసోసియేట్ జె. రామకృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎంఈఓ-2 గోపినాథ్ సీఆర్పీలు, ఎంఆర్సి సిబ్బంది,ఉపాధ్యాయ సిబ్బంది మరియు కుక్ కమ్ హెల్పర్స్ తదితరులు పాల్గొన్నారు .

## శాంతిపురం మండల తహశిల్దార్గా బాధ్యతలు చేపట్టిన ఎల్ తనుజ



శాంతిపురం మండలం జూన్ 9 మనం న్యూస్:శాంతిపురం మండల తహశిల్దారుగా ఎల్ తనుజ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ ఇన్చార్జిగా పనిచేస్తున్న ప్రకాష్ బాబు కుప్పం ఆర్డీవో కార్యాలయానికి బదిలీ కావటంతో ఆ స్థానంలో ఎల్ తనుజ నియమించారు.కేంద్ర ఎన్నికల సంఘం ప్రతిష్టాత్మకంగా సర్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న నేపధ్యంలో పెనుమూరు తహశిల్దారుగా పనిచేస్తున్న తనుజను ఇన్చార్జిగా శాంతిపురంలో పోస్టింగ్ ఇచ్చారు. ఈ సందర్భంగా తాసిల్దార్ మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన సేవలు అందించడానికి కృషి చేస్తానని తెలిపారు.

## నేడు తిరుపతి కార్పొరేట్ క్రికెట్ లీగ్ ఫైనల్స్

- ఫైనల్స్ లో తలపడనున్న జీవిఎస్సీఎస్ టీచర్స్, జెఎస్ఈఈ సొల్యూషన్స్ జట్లు







తిరుపతి మే 9 మనం న్యూస్ : చిత్తూరు జిల్లా క్రికెట్ అసోసియేషన్ సిడిసిఏ ఆధ్వర్యంలో గత ఏడు రోజులుగా జరుగుతున్న శ్రీ వేణుగోపాల్ నాయుడు మెమోరియల్ తిరుపతి కార్పోరేట్ క్రికెట్ లీగ్ పోటీలు తుది దశకు చేరుకున్నాయి. మంగళవారం జరిగిన సెమీఫైనల్స్ లో జీవిఎస్సీఎస్ టీచర్స్, జెఎస్ఈఈ సొల్యూషన్స్ జట్లు ఫైనల్ కు చేరుకున్నాయి. ఇరుజట్లు రేపు మధ్యాహ్నం 1 గంటలకు జరిగే ఫైనల్ మ్యాచ్ లో తెలపడనున్నాయి.

**మొదటి సెమీఫైనల్స్ లో జీవిఎస్సీఎస్ టీచర్స్ జట్టు విజయం**

మంగళవారం ఉదయం జరిగిన మొదటి సెమీఫైనల్స్ లో జీవిఎస్సీఎస్ టీచర్స్ వర్సెస్ జేశాప్ జట్లు తెలపడ్డాయి. మొదట టాస్ గెలిచి బ్యాటింగ్ దిగిన టీచర్స్ జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్లకు 159 పరుగులు చేసింది. 160 పరుగుల విజయ లక్ష్యంతో బరిలోకి దిగిన జేశాప్ జట్టు నిర్నిత 20 ఓవర్లలో ఆరు వికెట్లు కోల్పోయి 139 పరుగులు చేసి ఓటమిపాలైంది. దీంతో టీచర్స్ జట్టు 20 పరుగుల తేడాతో విజయం సాధించి ఫైనల్ కు బర్త్ కన్ఫామ్ చేసుకుంది. బ్యాటింగ్ లో 89 పరుగులతో రాణించిన కెప్టెన్ నాగరాజు నాయుడు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు దక్కించుకున్నాడు. ఈ అవార్డును సిడిసిఏ అధ్యక్షులు శ్రీనివాసమూర్తి,ఉపాధ్యక్షులు రవి అందజేశారు.

**ఏపీసీపీఎస్సీఏ జట్టుపై జేఏస్ఈఈ జట్టు విజయం**

మధ్యాహ్నం జరిగిన రెండవ సెమీఫైనల్స్ మ్యాచ్ లో ఏపీసీపీఎస్సీఏ జట్టుపై జేఎస్ఈఈ జట్టు ఘనవిజయం సాధించింది. టాస్ గెలిచి మొదట బ్యాటింగ్ చేసిన జెఎస్ఈఈ జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్లు కోల్పోయి 158 పరుగులు చేసింది. 159 పరుగుల విజయ లక్ష్యంతో బరిలోకి దిగిన ఏపీసీపీఎస్సీఏ జట్టు 12.5 ఓవర్లలో కేవలం 49 పరుగులు మాత్రమే చేసి ఓటమిపాలైంది. దీంతో జేఎస్ఈఈ సొల్యూషన్స్ జట్టు 109 పరుగుల భారీ తేడాతో ఘన విజయం సాధించింది. 23 పరుగులు, నాలుగు వికెట్లు తీసుకున్న శివకుమార్ కు ధర్మవరం సిఐ నాగేంద్రప్రసాద్, సిడిసిఏ సభ్యులు దివాకర్ మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు అందజేశారు.

## రెండు సంవత్సరాల సుపరిపాలన - ప్రజలతో మమేకం

(మొదటి పేజీ తరువాయి)

ఆకాంక్షను నెరవేర్చిన తీరును వివరించడం కోసమే బహిరంగ సభ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. సూపర్ సిక్స్ హామీ నెరవేర్చడంతో పాటు ఈ 24 నెలలను సూపర్ 24 చేశామన్నారు. ప్రజల పై గౌరవం ఉన్న ముఖ్యమంత్రి నెలకు కనీసం 10 సార్లు ప్రజలతో మమేకమై క్షేత్ర స్థాయిలో సమస్యలను తెలుసుకుని సత్వరమే పరిష్కరించే దిశగా పరిపాలన సాగిందన్నారు. మన దేశానికి వచ్చే పెట్టుబడులలో 25 శాతం పెట్టుబడులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి తీసుకురావడం జరిగిందని, దీనితో రాష్ట్రానికి రూ.23 లక్షల కోట్లు పెట్టుబడులు రావడం జరిగిందన్నారు. ఉద్యోగ కల్పనలో భాగంగా ఎప్పుడూ వినని విధంగా డిఎస్సి నిర్వహించామని, రైతులకు పిఎం కిసాన్ – అన్నదాత సుఖీభవ, తల్లులకు తల్లికి వందనం కింద నగదు నేరుగా లబ్ధిదారుల ఖాతాలకు జమ చేశామన్నారు. మెగా పేరెంట్ టీచర్ మీటింగ్ ఏర్పాటు చేసి తల్లిదండ్రులు, విద్యార్థులు, ఉపాధ్యాయులను సమన్వయం చేసుకుంటూ సమస్యల పరిష్కరించడంతో పాటు విద్యార్థుల ఉన్నత భవిష్యత్తుకు బాటలు వేయడం జరిగిందన్నారు. మహిళలకు స్త్రీ శక్తి పథకం అమలు చేస్తున్నామన్నారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేయడం, రీసర్వే పక్కాగా నిర్వహించి భూ సమస్యలను పరిష్కరిస్తున్నామన్నారు. సంక్షేమ పథకాల అమలు, అభివృద్ధి కార్యక్రమాలతో ప్రజల్లో భరోసా కల్పించే విధంగా ఎన్ డి ఏ ప్రభుత్వం కార్యక్రమాలను చేపట్టడం జరుగుతున్నదన్నారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలను నెరవేరుస్తున్నారని, విద్యాశాఖ మంత్రి లోకేష్ విదేశీ పెట్టుబడులను ఆకర్షించి రాష్ట్రానికి తీసుకువస్తున్నారన్నారు.

కార్యక్రమ ఏర్పాట్లలో భాగంగా ఎన్డీఏ కూటమి ఎంఎల్ఏ లు, ఎం ఎల్ సి లు, ఇతర ప్రజా ప్రతినిధులతో పాటు 50 వేల మంది ప్రజలు పాల్గొననున్నారని, అందుకు తగిన విధంగా ప్రాంగణాన్ని సిద్ధం చేయడం తో పాటు, అవసరమైన సదుపాయాలను కల్పించడం జరుగుతున్నదన్నారు.

## ప్రధానమంత్రి మోదీ నాయకత్వంలో భారత్ చీకటి నుంచి విద్యుత్ మిగులు దేశంగా మారింది

(మొదటి పేజీ తరువాయి)

దేశ ఆర్థిక వ్యవస్థ గణనీయంగా అభివృద్ధి చెందిందని, మౌలిక సదుపాయాల అభివృద్ధి ద్వారా భారీ పెట్టుబడులు, యువతకు ఉపాధి అవకాశాలు లభించాయని తెలిపారు. గత 11 సంవత్సరాల్లో 60 వేల కిలోమీటర్లకు పైగా కొత్త రహదారులు, హైస్పీడ్ కారిడార్లు నిర్మించామని వెల్లడించారు.

సెమీకాన్ ఇండియా కార్యక్రమం ద్వారా రూ.1.69 లక్షల కోట్ల పెట్టుబడులు ఆకర్షించామని, ఎలక్ట్రానిక్స్ తయారీ 28 రెట్లు పెరిగిందని, మొబైల్ ఫోన్ ఎగుమతులు 163 రెట్లు వృద్ధి చెంది దేశ ఎగుమతుల్లో కొత్త రికార్డులు సృష్టించాయని వివరించారు.

మోదీ ప్రభుత్వం అభివృద్ధి ఫలాలు సమాజంలోని చివరి వ్యక్తికి చేరేలా పనిచేస్తోందని పేర్కొన్న ఆయన, అంతర్జాతీయ ద్రవ్య నిధి, ప్రపంచ బ్యాంకు అధ్యయనాల ప్రకారం దేశంలో బహుముఖ పేదరికం 2013-14లో 29.17 శాతం ఉండగా, ప్రస్తుతం 11.28 శాతానికి తగ్గిందన్నారు. ఫలితంగా 25 కోట్లకు పైగా ప్రజలు పేదరికం నుంచి బయటపడ్డారని తెలిపారు.

2047 నాటికి వికసిత భారత్ లక్ష్య సాధనలో ప్రతి రాష్ట్ర అభివృద్ధి కీలకమని కేంద్ర ప్రభుత్వం విశ్వసిస్తోందన్నారు. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తోందని, అమరావతి రాజధాని నిర్మాణం, పోలవరం ప్రాజెక్టు, విశాఖ స్టీల్ ప్లాంట్, దక్షిణ తీర రైల్వే జోన్ వంటి ప్రాజెక్టులకు కేంద్రం గణనీయమైన సహాయం అందించిందని చెప్పారు.

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వివిధ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేస్తున్నందుకు అభినందనలు తెలిపారు.

అంతకుముందు విశాఖ స్టీల్ ప్లాంట్‌లో జరిగిన ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన ఉద్యోగులకు సంతాపం ప్రకటించిన కేంద్ర మంత్రి, బాధిత కుటుంబాలకు మరియు గాయపడిన వారికి ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్, రాష్ట్ర ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్, చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని, టీటీడీ బోర్డు సభ్యులు పనబాక లక్ష్మీ, భాను ప్రకాష్ రెడ్డి, రాష్ట్ర యాదవ్ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్, ఏపీ హ్యాండ్ క్రాఫ్ట్ చైర్మన్ పసుపులేటి హరిప్రసాద్, తిరుపతి జిల్లా బిజెపి జిల్లా అధ్యక్షులు సామంచి శ్రీనివాస్, బి జె పి స్టేట్ వైస్ ప్రెసిడెంట్ కోలా ఆనంద్, మీడియా కోఆర్డినేటర్ శ్రీధర్ వర్మ, ఇతర ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా కేంద్ర సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ ప్రచురించిన ప్రధానమంత్రి మోదీ ప్రభుత్వ 12 సంవత్సరాల అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై పుస్తకాలను కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషి ఆవిష్కరించారు.




## కేంద్ర,రాష్ట్ర,ప్రభుత్వాలు పెంచిన పెట్రోల్, డీజిల్, వెంటనే తగ్గించాలని సిపిఐ ధర్నా!

చంద్రగిరి జూన్ 9 మనం న్యూస్: కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు డీజిల్ పెట్రోల్ వంట గ్యాస్ ధరలను విపరీతముగా పెంచి పేద బడుగుల వర్గాల పై తీరని భారం మోపాయని వీటిని వెంటనే తగ్గించాలంటూ చంద్రగిరి పట్టణం టవర్ క్లాక్ వద్ద భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు ఈ ధర్నాను ఉద్దేశించి సిపిఐ చంద్రగిరి నియోజకవర్గ నాయకులు శ్రీరాములు మాట్లాడుతూ ఒక నెలలో నెలల్లో మూడుసార్లు భారీగా పెట్రోలు డీజిల్ వంట గ్యాస్ తో పాటు నిత్యావసర వస్తు ధరల పెంచారని అన్నారు ఇది పేద మధ్యతరగతి ప్రజలపై కేవలం భారం పడుతుందన్నారు తక్షణం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పెంచిన ధరలను వెంటనే తగ్గించాలన్నారు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు మరిచిపోయి, కూటమి ప్రభుత్వం నరేంద్ర మోడీకి వత్తాసు పలకడంలో ఏమాత్రం సందేహం లేదని భారత కమ్యూనిస్టు పార్టీ ఆవేదన వ్యక్తం చేస్తున్నది.ప్రజల కోసం నిరంతరం పోరాటాలు చేస్తున్న కమ్యూనిస్టుల పట్ల కూటమి ప్రభుత్వం నిందలు వేయడం మానుకోవాలని లేని యెడల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు ప్రజలే బుద్ధి చెబుతారన్నారు. ఇప్పటికైనా ప్రజల పైన భారం మోపకుండా పెంచిన నిత్యవసర వస్తువుల ధరలు తగ్గించాలని లేనియెడల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి రాబోయే ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పటానికి కమ్యూనిస్టు పార్టీగా కంకణ బద్ధులై పనిచేస్తామని హెచ్చరిక తెలియజేస్తున్నాము. చిన్న చిన్న వ్యాపారస్తులు, ఆటో కార్మికులు, భవన నిర్మాణ కార్మికులు, రోజువారి కూలీ పని చేసేవారు, పెట్రోల్, డీజిల్, గ్యాస్ అధిక ధరల వల్ల ప్రజలు చాలా ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో చంద్రగిరి నియోజకవర్గ ఇన్చార్జి కే వై రాజా, స్కూల్ స్లీపర్ యూనియన్ జిల్లా కార్యదర్శి వీ లాజర్, పి రాము, లక్ష్మీపతి,ప్రవీణ్, ప్రసాద్,చాన్ బాషా, చిరంజీవి, మహేష్, సుబ్రహ్మణ్యం, నాగూర్ భాష, బాలకృష్ణ, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆన్‌లైన్ టికెట్ పద్ధతి వల్ల భక్తులు ఎదుర్కొంటున్నసమస్యల పై ఈవో, పాలకమండలి చైర్మన్కు వినతి పత్రం

- వినతి పత్రం అందజేస్తున్న జనసేన నాయకులు



శ్రీకాళహస్తి, జూన్ 9,మనం న్యూస్ :దేవస్థానంలో టికెట్లు పూర్తిగా ఆన్‌లైన్ పద్ధతి ద్వారా మాత్రమే తీసుకునే అవకాశం ఉండడంతో యాప్ పని చెయ్యని కారణంగా భక్తులు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఆన్‌లైన్ పేమెంట్ యాప్‌లు ఉపయోగించడం తెలియని భక్తులు, స్మార్ట్ ఫోన్ లేని వారు, మొబైల్ ఫోన్‌లు దేవాలయంలోకి తీసుకుని రాని వారు ఈ ఆన్‌లైన్ పద్ధతి వల్ల గందరగోళానికి గురవుతున్నారు. పూర్తిగా డిజిటలైజ్ చెయ్యాలనే రాష్ట్ర ప్రభుత్వం ఆలోచన మంచిదే అయినప్పటికీ, విడతలవారీగా ఆన్‌లైన్ పద్ధతి ప్రవేశపెట్టి ఉంటే ప్రజల్లో అవగాహన వచ్చే వరకు ఇబ్బంది లేకుండా ఉండేదని ఈసందర్భంగా జనసేన నాయకులు దేవస్థానం ఈవో గారికి మరియు చైర్మన్ గారి దృష్టికి తీసుకువెళ్ళారు. ఈవో గారు మరియు చైర్మన్ గారు సానుకూలంగా స్పందిస్తూ ఈ ఇబ్బందులను దేవాదాయశాఖ దృష్టికి తీసుకువెళ్ళి వీటికి తక్షణమే పరిష్కారం చూపెట్టడానికి కృషి చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు జయప్రకాష్, కుమార్, మహేష్, డిల్లీ బాబు, చిరంజీవి, రఘు, గిరి, లీలాధర్, నారాయణ, రాఘవ తదితరులు పాల్గొన్నారు.

## రేణిగుంట విమానాశ్రయానికి చేరుకున్న రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ కి ఘన స్వాగతం





రేణిగుంట/ తిరుపతి, జూన్ 09, మనం న్యూస్: తిరుపతి జిల్లా మూడు రోజుల పర్యటన లో భాగంగా నేడు మంగళవారం మధ్యాహ్నం రేణిగుంట విమానాశ్రయం చేరుకున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ కి రేణిగుంట విమానాశ్రయంలో జిల్లా కలెక్టర్ డా ఎస్. వెంకటేశ్వర్, జిల్లా ఎస్పి ఎల్. సుబ్బారాయుడు, తదితరులు ఘనంగా స్వాగతం పలికారు.శ్రీకాళహస్తి ఆర్డిఓ భాను ప్రకాష్ రెడ్డి, రేణిగుంట డిఎస్పీ శ్రీనివాసరావు, ఎయిర్పోర్ట్ అధికారులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ కి స్వాగతం పలికన వారిలో వున్నారు

## ప్రభుత్వాసుపత్రిలో ప్రసవం తల్లి బిడ్డలకు శ్రేయస్సు కరం



పూతలపట్టు జూన్ 9 మనం న్యూస్: ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవం తల్లి బిడ్డలకు శ్రేయస్యకరమని పూతలపట్టు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర డాక్టర్ ప్రియాంక తెలిపారు. మంగళవారం ప్రధానమంత్రి సురక్షత మాతృత్వ అభియాన్ కార్యక్రమం ప్రతి నెల 9 వ తారీఖున నిర్వహించడం జరుగుతుంది అని తెలిపారు. గర్భవతులకు బరువు రక్తపోటు మధుమేహం మూత్రపరిచలు నిర్వహించడం జరుగుతుంది అన్నారు రక్తం 10 గ్రాముల కన్న తక్కువ ఉన్నవారికి ఇక్కడే ఐరన్ శుకరోజ్ ఎక్కించడం జరుగుతుంది అన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో 24 గంటలు స్టాఫ్ నర్స్ లు అందుబాటులో ఉంటారని కాన్పుకు 108లో రావాలని కాన్పు తరువాత తల్లి బిడ్డ ఎక్స్‌ప్రెస్ లో ఇండ్ల కు పంపడం జరుగుతుంది అన్నారు పి. హెచ్ .సి. లో కాన్పు అయితే ఎన్టీఆర్ బేబీ కిట్ జనని సురక్ష యోజన పథకం ద్వారా 1000 రూపాయలు వారి అకౌంట్ లో జమ సేస్తామని ప్రధానమంత్రి మాతృత్వ వందన యోజన పథకం ద్వారా వారికీ 5 వేల రూపాయలు వారి అకౌంట్ లో జమ సేస్తామని వైద్యాధికారి డాక్టర్ ప్రియాంక తెలిపారు. ఈ కార్యక్రమం లో స్టాఫ్ నర్స్ లు ఎం. ఎల్ .హెచ్ పి .ఎస్.ఆరోగ్య కార్యకర్తలు ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఏళ్లనాటి మురుగు కాలువ సమస్యకు పరిస్కారం



రామసముద్రం, జూన్ 9 మనం న్యూస్ :మండంలోని చెంబకూరు మేజర్ పంచాయితి లోని ఏళ్ల నాటి మురుగుకాలువ సమస్యకు ఒక రకంగా పరిస్కారము చూపారని గ్రామస్థులు అన్నారు. గ్రామంలోని ప్రధాన మురుగు కాలువ వెర్తలతో పూడిపోవడంతో,, కార్యదర్శి రెడ్డి శేఖర్ నాయకులతో కలసి కాలువను సుబ్రపరచడం జరిగింది. దాదాపా ఊరి ముందర నుండి 100 మీటర్ల పొడవు 6అడుగుల వెడల్పుతో కాలువను తాత్కాలికంగా సుబ్రపరచడం జరిగింది. అయితే ఈ కాలువను షాశ్వత కట్టడంతో నిర్మిస్తే గ్రామంలో మురుగునీటి నిల్వకు షాశ్వతంగా పరిస్కారం లభిస్తుందని గ్రామస్థులు అన్నారు. ఈ కార్యక్రమం లో మాజీ సర్పంచ్ తిప్పన్న, టేకుపల్లి రామూర్తి, జనసేన మండల అధ్యక్షుడు చంద్రశేఖర్, రంగానికి వెంకటేష్, వెంకటేష్ రాజు, అది గౌతమ్, శానిటేషన్ వర్కర్ శేఖర పాల్గొన్నారు.



## వీఆర్వో మహమ్మద్ హుస్సేన్ మృతిపై సమగ్ర విచారణ జరిపించండి.

● తహసీల్దార్ సయ్యద్ అహ్మద్ కు రెవెన్యూ సిబ్బంది వినతిపత్రం.

కలికిరి జూన్ 9 మనం న్యూస్ :కర్నూలు జిల్లా, వెంకయ్య పల్లి వీఆర్వో మహమ్మద్ హుస్సేన్ ఆత్మహత్య చేసుకుని మృతి చెందిన ఘటన పై సమగ్ర విచారణ జరిపించాలని కలికిరి మండల వీఆర్వో, వీఆర్ఎ ల సంఘం ఆధ్వర్యంలో కలికిరి తహసీల్దార్ కార్యాలయం లో తహసీల్దార్ సయ్యద్ అహ్మద్ కు వినతి పత్రం సమర్పించారు. వీఆర్వో మృతికి ప్రత్యక్షంగా, పరోక్షంగా కారణమైన వారి పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం రెవెన్యూ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని ప్లకార్డ్ లు చేత బట్టి తహసీల్దార్ కార్యాలయం ఎదుట నినాదాలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్షేత్ర స్థాయిలో విధులు నిర్వహిస్తున్న రెవెన్యూ సిబ్బంది కి స్థానికుల నుండి బెదిరింపులతో పాటు అనేక ఒత్తిళ్లు, ఇబ్బందులు తలెత్తుతున్నాయని అన్నారు. సిబ్బంది కొరత, అధిక పనిభారం, సమయ పాలన లేక పోవడం, గౌరవం లేక పోవడం వంటివి రెవెన్యూ సిబ్బంది కి మానసిక ఒత్తిడికి గురి చేస్తుందని అన్నారు. రెవెన్యూ సిబ్బంది కి సమయ పాలన కేటాయించాలని డిమాండ్ చేశారు. జీతాలు, అలవెన్స్ లు పెంచాలన్నారు. క్షేత్ర స్థాయిలో విధులు నిర్వహిస్తున్న రెవెన్యూ సిబ్బంది కి రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వీఆర్వో ల అసోసియేషన్ మండల అధ్యక్షులు సురేష్ కుమార్ రెడ్డి, మండల ఉపాధ్యక్షులు ప్రసాద్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి నారాయణ, వీఆర్వోలు రెడ్డిరాణి, గౌరి తదితర సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## "సర్" కార్యక్రమం బీఎల్వో లు నిబద్ధత తో నిర్వహించాలి.

● తహసీల్దార్ సయ్యద్ అహ్మద్



కలికిరి జూన్ 9 మనం న్యూస్ : ఈ నెల 15వ తేదీ నుండి జూలై 14వ తేదీ వరకు నిర్వహించబడే ఎస్ఐఆర్ ( సర్) ఓటరు జాబితా పరిశీలన ఇంటింటి సర్వే కార్యక్రమాన్ని బీఎల్ఓలు అందరూ పూర్తి బాధ్యతతో నిర్వహించాలని తహసీల్దార్ సయ్యద్ అహ్మద్ సూచించారు. ఇంటింటికి వెళ్లి ఓటర్ల వివరాలను క్షుణ్ణంగా పరిశీలించి, అర్హులైన ఓటర్లను నమోదు చేయడం, మార్పులు మరియు చేర్పులను సక్రమంగా నమోదు చేయడం, ఎటువంటి పొరపాట్లు జరగకుండా వెరిఫికేషన్ పూర్తి చేయాలని ఆదేశించారు.అలాగే, ప్రతి బీఎల్ఓ తమకు కేటాయించిన పరిధిలో సర్వే కార్యక్రమాన్ని సమయానికి పూర్తి చేసి, ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా విధులను నిర్వహించాలని సూచించారు. అనంతరం బిఎల్వో లకు ఓటరు ముసాయిదా కిట్ల ను పంపిణీ చేశారు.

## బాల్య వివాహాల నిర్మూలనపై అవగాహన.



కలికిరి జూన్ 9 మనం న్యూస్ :వాల్మీకిపురం ఐసిడిఎస్ పరిధిలోని కలికిరి పట్టణంలోని సచివాలయం - 3 లో సీడీపీవో భారతి ఆధ్వర్యంలో మంగళవారం కిశోరి వికాసం, సమ్మర్ క్యాంప్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 12 వ రోజు బాల, బాలికల ను ఉద్దేశించి వారు మాట్లాడుతూ బాల్య వివాహాల నిర్మూలన,బాలికల విద్యాభ్యాసం కొరకు ప్రోత్సాహం పై అవగాహన కల్పించారు. బాలికలకు18 సంవత్సరాల లోపు బాలుర కు 21 సంవత్సరాల లోపు వివాహం చేయడం చట్టరీత్యా నేరమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్లు అరుంధతి, రెడ్డి సర్తాజ్, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## యోగాతో సంపూర్ణ ఆరోగ్యం పొందవచ్చు

● ఆలయ ఈవో పెంచల కిషోర్



పూతలపట్టు జూన్ 9 మనం న్యూస్ యోగాతో సంపూర్ణ ఆరోగ్యం పొందవచ్చునని పరిశుద్ధ వినాయక స్వామి ఆలయ జీవో పెంచల కిషోర్ పేర్కొన్నారు. వినాయక స్వామివారి దేవస్థానం ఆస్థాన మండపం నందు యోగాంధ్ర ఉత్సవాల్లో భాగంగారెండవ రోజు ఉదయం యోగ నిర్వహించడం జరిగింది, దేవస్థానం ఈవో పెంచల కిషోర్ మాట్లాడుతూ యోగాతో సంపూర్ణ ఆరోగ్యం పొందవచ్చు, మానసిక ఒత్తిడిలు దూరం చేయొచ్చు, యోగ విశిష్టత తెలియజేశారు, దేవస్థానం సిబ్బంది, పరిసర గ్రామస్తులు, భక్తులతో యోగాలో పాల్గొనడం జరిగింది, ఈ కార్యక్రమంలో ఏఈఓ ఎస్వి కృష్ణారెడ్డి, హరి మాధవరెడ్డి, సూపర్డెంట్ కోదండపాణి, దేవస్థానం సిబ్బంది పరిసర గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## పలకరింపులు.. పరామర్శలు. చంద్రగిరిలో చెవిరెడ్డి మోహిత్ రెడ్డి పర్యటన



చంద్రగిరి జూన్ 9 మనం న్యూస్:చంద్రగిరి మండలంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్ చార్జి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి మంగళవారం పర్యటించారు. ముందుగా చంద్రగిరి పంచాయతీకి చెందిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగంకు చెందిన నాయకుడు అంగేరి రాజశేఖర్‌రెడ్డి ఇటీవల రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డాడు. శస్త్రచికిత్స అనంతరం ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న అతన్ని చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి పరామర్శించి ప్రమాదం జరిగిన తీరును అడగి తెలుసుకున్నారు. అనంతరం త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఆ తరువాత అగరాల గ్రామానికి చేరుకుని ఇటీవల గుండెపోటుతో మృతి చెందిన మాజీ సర్పంచ్ టి.భాస్కర్‌రెడ్డి సోదరుడు దేవారెడ్డిని పరామర్శించి ఆ కుటుంబానికి అండగా వుంటామని భరోసా కల్పించారు.

# ముద్దు కృష్ణమ సేవలు అమూల్యం,అమోఘం, ఆదర్శం

● వెంకట్రామాపురంలో ఘనంగా ముద్దుకృష్ణమనాయుడు 80 వ జయంతి వేడుకలు.

● వెంకటరామాపురంలో ముద్దు కృష్ణమ స్మృతి వనం ప్రారంభం



రామచంద్రాపురం: ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రి, పుత్తూరుటైగర్ దివంగత మంత్రి గాలి ముద్దుకృష్ణమనాయుడు సేవలు ఎంతో అమూల్యమైనవని, అమోఘమైనవని, అందరికీ ఆదర్శమైనవని చంద్రగిరి శాసనసభ్యులు పులివర్తి వెంకట మణి ప్రసాద్ ( నాని) ప్రశంసించారు. మంగళవారం మండలంలోని వెంకటరామపురం గ్రామంలో "ముద్దన్న స్మృతి వనం"ను ఆయన కుమారుడు, నగరి శాసనసభ్యులు గాలి భానుప్రకాష్, చంద్రగిరి యంయల్ఏ పులివర్తి నాని, చిత్తూరు పార్లమెంట్ అధ్యక్షులు షణ్ముగ రెడ్డి, తదితరులుతో కలిసి ప్రారంభించారు. ముద్దన్న 80 వ జయంతిని అభిమానుల మధ్య ఘనంగా నిర్వహించారు. ఉమ్మడి చిత్తూరు జిల్లాలోని పలు మండలాల నుంచి అభిమానులు జయంతి ఉత్సవంలో పాల్గొని ముద్దుకృష్ణమ నాయుడు చిత్రపటానికి స్మృతి వనంలో ఘనంగా పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా గాలి భాను ప్రకాష్ మాట్లాడుతూ తన తండ్రి ముద్దుకృష్ణమనాయుడు తమకు విలువలతో కూడిన రాజకీయ వారసత్వాన్ని ఇచ్చారని చెప్పారు. తన తండ్రి ముద్దు కృష్ణమ ఆశయాల సాధన కోసం కష్టపడి ప్రజాసేవకు అంకితం అవుతానన్నారు. . ఆయన పాటించిన నిబద్ధత మనందరికీ ఆచరణీయంగా భావిస్తున్నామని చెప్పారు. ఏ ప్రాంతానికి వెళ్లిన అభిమానులు ముద్దుకృష్ణమనాయుడుతో కల అనుబంధాన్ని ఆనందంతో పాలుపంచుకుంటున్నారని పేర్కొన్నారు. చిత్తూరు పార్లమెంటరీ అధ్యక్షులు షణ్ముగరెడ్డి మాట్లాడుతూ ఉమ్మడి చిత్తూరు జిల్లాలో నేటితరం నాయకులకు ముద్దన్న ఆది గురువుని కొనియాడారు.ఆయన ఏ పదవిని చేపట్టినా దానికి వన్ని తెచ్చేవారిని గుర్తు చేశారు. విద్యా శాఖలో ముద్దుకృష్ణమనాయుడు తీసుకువచ్చిన సంస్కరణలు నేటికి ఎంతో ఆదర్శంగా ఉన్నాయన్నారు. ఎదుటి పార్టీ వాడిని కూడా ఆకర్షించగలిగే ముద్దు కృష్ణ నాయుడు భావితరాలకు ఓ దిక్సూచి వంటి వారన్నారు. చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని మాట్లాడుతూ ముద్దుకృష్ణమనాయుడుతో తనకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. ముద్దన్న అధికారంలో ఉన్నప్పుడు ప్రతిపక్షానికి నోరెత్త లేని విధంగా ప్రసంగించే వారిని, ప్రతిపక్షంలో ఉన్నప్పుడు అధికార పక్షానికి కునుకు లేనివిధంగా ఆధారాలతో సహా సభలో ఆకట్టుకునే వారిని తెలిపారు. ముద్దన్న భౌతికంగా తమ మధ్య లేనప్పటికీ ఆయన చేపట్టిన పలు పనులు ఇప్పటికీ మన ముందు ముద్దనను గుర్తు చేస్తున్నాయని చెప్పారు. విద్యాశాఖ మంత్రిగా ఒకేసారి ఉమ్మడి చిత్తూరు జిల్లాలో 7 జూనియర్ కళాశాలలు ప్రారంభించిన ఘనత ముద్దుకృష్ణమనాయుడుదని కొనియాడారు. అటవీశాఖామంత్రిగా తరతరాలు గుర్తుపెట్టుకునే విధంగా ప్రపంచంలోనే పవిత్ర పుణ్యక్షేత్రమైన తిరుపతిలోఅతిపెద్దదైన శ్రీ వెంకటేశ్వర జూలాజికల్ పార్కు ఏర్పాటులో ముద్దన్న కృషి ఎంత గొప్పదన్నారు. ఎంతోమందికి రాజకీయ గురువుగా చెప్పుకోవచ్చని వివరించారు. రాష్ట్ర చిన్న మధ్య సూక్ష్మ పరిశ్రమల డైరెక్టర్ నల్లపనేని చిన్నబాబు మాట్లాడుతూ ఎంతోమందికి ఉద్యోగ అవకాశాలు కల్పించి జీవనభృతికి మార్గం ఏర్పరచారన్నారు. ఏ అర్ధరాత్రి లోనైన ఆపదైతే ఫోన్ చేసి సమస్యను చెబితే వెంటనే స్పందించే గుణం ముద్దుకృష్ణమనాయుడు అన్నారు. ఏ ఇంటిలో శుభకార్యమైన అశుభకార్యమైన హజరయ్యేవారని గుర్తు చేశారు. పార్టీలకు అతీతంగా ఎవరు వచ్చిన సహాయపడే గుణం ముద్దుకృష్ణమనాయుడుదని తెలియజేశారు. ఆయన నేర్పిన దర్శాలను తామంతా శిరోధార్యంగా భావిస్తూ కొనసాగిస్తున్నట్లు వివరించారు.ఈ క్రమంలోనే ఉమ్మడి చిత్తూరు జిల్లా నుంచి వచ్చిన పలువురు అభిమానులు నాయకులు తమకున్న అనుబంధాన్ని నెమరు వేసుకున్నారు. మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు మేకల తిరుమలరెడ్డి మాట్లాడుతూ ముద్దుకృష్ణమనాయుడు పదవిలో ఉండినా,పదవిలో లేకపోయినా ప్రజల మధ్యలోనే ప్రజల కోసం పనిచేసేవారన్నారు. పాఠశాల లేని ఊరు.....రోడ్డు సౌకర్యం లేని గ్రామం ఉండకూడదని ప్రజా సేవకు జీవితం అంకితం చేశారని కొనియాడారు. ముద్దన్న పేదల ప్రజల సంక్షేమం కోసం నిరంతరం పరితపించే వారిని పేర్కొన్నారు. స్మృతి వనం ముందు నిర్వహించిన సంగీత కచేరి అందర్నీ ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో ముద్దు కృష్ణ నాయుడు సోదరులు గాలి ధనంజయుల నాయుడు, మండల పార్టీ అధ్యక్షులు తిరుమలరెడ్డి, ఆరి లీలా మోహన్ నాయుడు, శంకర్j నాయుడు, సింగల్ విండో అధ్యక్షులు జనార్ధన్ చౌదరి, సురేష్ నాయుడు, అమిలినేని మధుసూదన్, మాజీ ఎంపీపీ కేశవ నాయుడు ఉమ్మడి చిత్తూరు జిల్లా నుంచి పెద్ద ఎత్తున నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

# చంద్రగిరి నుంచే రెండేళ్ల అరాచకాలపై వైఎస్సార్‌సీపీ పోరాటాలకు శ్రీకారం

● చెవిరెడ్డి మోహిత్ రెడ్డి



తిరుపతి రూరల్ జూన్ 9 మనంన్యూస్ : చంద్రగిరి నియోజకవర్గం నుంచి కూటమి ప్రభుత్వం వెన్నుపోటు పాలనపై వైఎస్సార్‌సీపీ సమరభేరి మోగించింది. "చంద్రబాబు వెన్నుపోటుకు రెండేళ్లు" పేరిట నిర్వహించిన ఇండోర్ మీటింగ్, ఫొటో ఎగ్జిబిషన్ రాజకీయంగా వేడిని రగిలించింది. ప్రభుత్వ వైఫల్యాలు, నెరవేరని హామీలు, స్థానికంగా ఎమ్మెల్యే నానీ చేస్తున్న అక్రమాలు, అరాచకాలపై వైఎస్సార్‌సీపీ నేతలు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు.తిరుపతి రూరల్ మండలం తుమ్మలగుంటలో జరిగిన ఈ కార్యక్రమానికి భారీగా తరలివచ్చిన పార్టీ నాయకులు, కార్యకర్తలు కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలతో హోరెత్తించారు. రెండేళ్ల పాలనలో అభివృద్ధి కనిపించకపోయినా, దాడులు, బెదిరింపులు, భూ ఆక్రమణలు, సహజన వనరుల దోపిడీ మాత్రం పెరిగిపోయాయని ఆరోపించారు. “హామీలతో అధికారంలోకి వచ్చి... ప్రజలకు వెన్నుపోటు”వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలతో అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం, ఇప్పుడు వాటి గురించి మాట్లాడలేని పరిస్థితిలో ఉందన్నారు. ప్రజలకు సమాధానం చెప్పలేక ప్రతిపక్షాలపై దాడులు, డైవర్షన్ పాలిటిక్స్ చేసి ప్రతి నిత్యం జగన్నామ స్మరణ చేస్తోందని విమర్శించారు. రాష్ట్రంలో రైతులకు గిట్టుబాటు ధరలు లేవని, యువతకు ఉద్యోగాలు లేవని, మహిళలకు హామీ ఇచ్చిన ఆర్థిక సాయం అందడం లేదని, అర్హులైన వేలాది మంది నిరుపేదలు ప్రభుత్వ సంక్షేమ పథకాలకు దూరమయ్యారని ఆరోపించారు. “చంద్రగిరిని అక్రమాల అడ్డాగా మార్చారు” చంద్రగిరి నియోజకవర్గంలో గత రెండేళ్లుగా భూ ఆక్రమణలు, ఇసుక-మట్టి దోపిడీ, ప్రకృతి వనరుల దుర్వినియోగం, మద్యం-గంజాయి మాఫియాల ఆగడాలు పెరిగిపోయాయని చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి ఆరోపించారు. వీటిపై ఇప్పటివరకు ఆధారాలతో ప్రజల ముందు అనేక విషయాలు ఉంచామని, ఇకపై ప్రత్యక్ష ప్రజా ఉద్యమాలతో ముందుకెళ్తామని ప్రకటించారు.

### ఫొటో ఎగ్జిబిషన్‌లో అరాచకాల బహిర్గతం

నియోజకవర్గంలో చోటుచేసుకున్న వివిధ ఘటనలు, దాడులు, ఆక్రమణలు, అక్రమాల ఫొటోలతో ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్ కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. అక్కడ ప్రదర్శించిన చిత్రాలను పరిశీలించిన నాయకులు, కార్యకర్తలు కూటమి పాలనపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

### అధికారంలో లేకున్నా ప్రజల మధ్యే

వైఎస్సార్‌సీపీ అధికారంలో లేకున్నా ప్రజల పక్షాన పోరాటం ఆగదని, కార్యకర్తలపై ఎక్కడ అన్యాయం జరిగినా పార్టీ అండగా ఉంటుందని చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి స్పష్టం చేశారు. గ్రామాల్లో ప్రజా సమస్యలపై పోరాటాలను ఉధృతం చేసి, ప్రభుత్వ వైఫల్యాలను ఇంటింటికీ తీసుకెళ్తామని ప్రకటించారు. నల్లబెలూన్లతో నిరసన వ్యక్తం చేస్తూ చంద్రగిరి నుంచి ప్రభుత్వం ప్రజలకు చేసే మోసాలపై యుద్ధానికి సిద్ధంగా వున్నట్టు స్పష్టం చేశారు.

# మంత్రి సవిత కు బీసీల సమస్యలపై విన్నపం.

● టిడిపి బీసీ నాయకులు జగన్నాథం మిత్రబృందం



తిరుపతి మే 9 మనం న్యూస్ : బీసీల సమస్యలపై బీసీలకు జరుగుతున్న అన్యాయాలపై బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మకు తిరుపతి తెలుగుదేశం పార్టీ బీసీ నాయకులు రాష్ట్ర సాధికార కమిటీ సభ్యులు జగన్నాథం తన మిత్ర బృందంతో కలిసి బీసీలకు జరుగుతున్న అన్యాయంపై మంత్రి సవితముకు విన్నవించడం జరిగిందని తెలిపారు. మంగళవారం స్థానిక ప్రైవేట్ హోటల్లో ( గ్రాండ్ బ్రిడ్జి ) మంత్రి సవితమ్మ ను మర్యాదపూర్వకంగా కలిసి దృశ్యాలు వాలు కప్పి పుష్ప గుచ్చాలను అందించి సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా తిరుపతిలో బీసీ నాయకులు పడుతున్న ఇబ్బందుల గురించి బీసీ మంత్రికి విన్నవించడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక బీసీ నాయకులు జగన్నాథం మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రెండు సంవత్సరాలు పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా జరగబోవు కూటమి మహాసభకు విచ్చేసినటువంటి మంత్రి కవితమ్మకు అలాగే బిజెపి రాష్ట్ర ఇన్చార్జి మాధవన్ ను మర్యాదపూర్వక కలిసి సన్మానించడం జరిగిందని అలాగే తమ బీసీ కులాలపై జరుగుతున్న అన్యాయాలను రాజకీయంలో తమ బీసీ లకు ఎటువంటి లాభంపేక్ష లేకుండా పార్టీ కోసం పనిచేస్తూ ఉన్నవారికి ఎటువంటి పదవులు లేకపోయినా నేటికీ పార్టీ కోసం పనిచేస్తున్న వారికి ఆత్మీయులకు బీసీలకు పార్టీ పెద్దపీట వేస్తుందని అనుకోని మోసపోయారని బిసీలపై జరుగుతున్నటువంటి అన్యాయాలపై వారికి వివరించడం జరిగిందని అలాగే బీసీ సమస్యలు మంత్రి సవితమ్మ పార్టీ బలోపేతానికి బీసీ నాయకులు అవసరం ఎంతైనా ఉందని అలాగే పార్టీ అధిష్టానం దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇవ్వడం జరిగిందని బీసీ నాయకులు జగన్నాథం ఆ ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో వడ్డెర సంఘం నాయకులు దేవర్ల శ్రీనివాసులు, రజక సంఘం నాయకులు అక్కనిపల్లి లక్ష్మయ్య,, అలాగే ఆముదాల తులసి దాస్,దేవర్ల సాంబ శివ తదితర స్థానిక నాయకులు కలిసి బీసీ మంత్రి సవితమ్మకు తమ సమస్యలను తెలియజేయడం జరిగిందని తెలిపారు.



## ఘనంగా బొజ్జల రిషిత రెడ్డి జన్మదినం.

శ్రీకాళహస్తి, జూన్ 09,మనం న్యూస్. టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాక కార్యదర్శి నెమల్లూరు బుజ్జి ఆధ్వర్యంలో బొజ్జల రిషితా రెడ్డి జన్మదిన వేడుకను ఘనంగా నిర్వహించారు. మంగళవారం శ్రీకాళహస్తి పట్టణం లోని స్థానిక ఎన్టీఆర్ నగర్ లో శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి సతీమణి బొజ్జల రిషిత రెడ్డి జన్మదినాన్ని రాష్ట్ర తెలుగుదేశం పార్టీ సాంస్కృతిక విభాగం కార్యనిర్వాహక కార్యదర్శి నెమల్లూరు బుజ్జి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. బొజ్జల రిషిత రెడ్డి వారి కుటుంబం నిండు నూరేళ్లు అష్టైశ్వర్యాలతో సుఖః సంతోషాలతో, ప్రజా జీవితంలో ఉండాలని శ్రీ జ్ఞాన ప్రసూనాంబికా దేవి సమేత శ్రీ వాయు లింగేశ్వర స్వామి వారి ఆశీస్సులు ఎల్లవేళలా వారికి మరియు వారి కుటుంబ సభ్యులకు ఉండాలని నెమల్లూరు బుజ్జి ప్రార్థించారు. కార్యక్రమంలో బూత్ ఇంచార్జిలు ఆకుల సునీత, ఆకుల గురుమూర్తి, మేదురు శివకుమార్, చందేటి బాలయ్య, పూల శేఖర్, శంకరయ్య, సుబ్రహ్మణ్యం మేస్త్రి, రమేష్ బాబు,వంశీకృష్ణ, గోపి,హరిబాబు, శివ, ధనుష్, దివ్య, ఉదయ్ కుమార్, ఈశ్వరమ్మ, మల్లికమ్మ, లక్ష్మమ్మ, ముంతాజ్, జుబేదా, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి జిల్లా అధ్యక్షుడు పులి నరేంద్ర కుమార్ రెడ్డికి ఘన సన్మానం.



కలికిరి జూన్ 9 మనం న్యూస్ :భారతీయ జనతా పార్టీ అన్నమయ్య జిల్లా నూతన అధ్యక్షుడిగా పులి నరేంద్ర కుమార్ రెడ్డి ని బిజేపీ అధిష్టానం ఇటీవల నియమించింది. ఆయనకు బిజెపి శ్రేణులు కలికిరిలో మంగళవారం ఘనంగా సన్మానించారు స్థానిక బిజెపి కార్యాలయంలో ఆయనకు పుష్పగుచ్చాలు అందించి పూలమాలలు వేసి శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా పులి నరేంద్ర కుమార్ రెడ్డి మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి ఆశీస్సులతో తనకు ఈ పదవి లభించింది అని పేర్కొన్నారు అన్నమయ్య జిల్లాలో భారతీయ జనతా పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు నిమ్మలపల్లి పురుషోత్తం కలికిరి మండల పార్టీ అధ్యక్షుడు బాబు కుమార్ రెడ్డి మైనార్టీ మండల పార్టీ అధ్యక్షులు పటాన్ నూర్ మహమ్మద్ పిఏ కృష్ణప్ప తదితరులు పాల్గొన్నారు